టార్గెట్ 100 రోజులు



కొమడవోలులో జగనన్న ఇళ్ల దుస్థితి



కేంద్రం ఏటా పేదల గృహ అవసరాలు తీర్చే లక్ష్యంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రతీ రాష్ట్రానికి పక్కా గృహాలను కేటాయిస్తూ వస్తుంది. దీనిలో భాగంగా కేటాయించిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం ఎలా ఉన్నా గతంలో జగన్ ప్రభుత్వం వీటికి నీలిరంగు పులిమింది. అంతా తామే ఒరగబెడుతు న్నట్టు ఓవరాక్షన్ చేసింది. కనీసం కేంద్రం కేటా యించిన పక్కా గృహాల్లో అయినా లక్ష్యాలను పూర్తి చేసిందా అంటే అదీలేదు. ప్రస్తుతం పనిచేసే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ముందుకొచ్చి గృహ నిర్మాణంలో రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశిం చిం ది. గతంలో మాదిరిగానే శరవేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి వాటిని పేదలకు అప్పగించాలని నిర్ణయించింది. జిల్లా యంత్రాంగం దీనిలో మరింత చొరవ తీసుకుంది.

- ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి

- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్లపై కలెక్టర్ ప్రత్యేక ఫోకస్
- గృహ నిర్మాణ అధికారులకు లక్ష్య నిర్దేశం
- ప్రతీ మండలంలో రోజుకి 41 ఇళ్లు పూర్తి కావాల్సిందే
- ఉరుకులు- పరుగులు పెడుతున్న అధికారులు
- గృహ నిర్మాణ మంత్రి సొంత జిల్లాలో కొత్తదనం

గడిచిన ఐదేళ్ల జగన్ పాలనలో చేసింది ఒకటి.. చెప్పింది మరొకటి. పేదలకు తాము పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేస్తున్నామని, అర్హులందరికీ ఇళ్లు ఇప్పిస్తామని దానికే ఊళ్ళకు ఊళ్ళు తలపించేలా జగనన్న కాలనీలంటూ ఐదేళ్లు ఊదరగొట్టింది. ఇళ్ల స్థలాల పేరిట అప్పట్లో కొందరు వైసీపీ నేతలు అడ్డగోలుగా కమీషన్లు నొక్కేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. కొన్నిచోట్ల కాలనీల నిర్మాణానికి పూనుకున్నారు. కొందరు అభ్యంతరం చెప్పినా డోంట్‌కేర్‌గా వ్యవహరించారు. చివరకు కేంద్రం కేటాయించిన ప్రధాన మంత్రి ఆవాస యోజన గ్రామీణ, పట్టణ పథకం కింద కేటాయించిన ఇళ్లను ఆసాంతం పూర్తి చేయకపోగా వేల ఇళ్లను అసలు ఆరంభించనేలేదు. కాని కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన వెంటనే తనదైన శైలిలో యంత్రాంగాన్ని కదిపింది. ఇంతకుముందు ఏఏ అంశాల్లో పెండింగ్‌లో పడ్డాయి, వెనుకంజ వేశాయో అధికారికంగా నిర్ధారించుకోవడం ఆరంభమైంది. ఈ క్రమంలోనే కేంద్రం కేటాయించిన పక్కా ఇళ్లను పూర్తి చేయగలిగితే అటు పేదలకు న్యాయం చేసినట్టు ఉంటుంది, తమ ప్రభుత్వ పురోగతి స్పష్టంగా ప్రజలకు తెలుస్తుందన్న నమ్మకానికి వచ్చి ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు.

గృహ నిర్మాణంలో రోజువారీ లక్ష్యాలు

నిన్నమొన్నటి వరకు జగన్ ప్రభుత్వంలో గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాట. పూర్తి చేయాలంటూ ఒక లక్ష్యంలేదు. క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సీరియస్‌గా జరిగిన సమీక్షలు అంతకంటే లేవు. దీనికితోడు వైసీపీ ముసుగులో కొందరు ప్రైవేటు కాంట్రాక్టర్లు తెరముందుకు వచ్చారు. గృహ నిర్మాణ బాధ్యతను తామే తీసుకుంటున్నట్టు గొప్పలకు పోయారు. స్థానిక ఎమ్మెల్యేలు సైతం తమ పరిధిలో ఉన్న జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు వీలుగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు పచ్చజెండా ఊపారు. కొంతలో కొంత ఈ రెండు చోట్ల గృహ నిర్మాణంలో కొంత పురోగతి సాధించారు. కాని మిగతా చోట్ల పునాది స్థాయిలోనే వేల ఇళ్లు అసలు ప్రారంభమే కాలేదు. వీటిని పూర్తి చేయాలనే లక్ష్యం ఆనాడు కనిపించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కేటాయించిన ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన కింద పక్కా గృహాలను పూర్తి చేయాలని సంకల్పించింది. దాదాపు లక్షా 3 వేల 264 పీఎంఏవై ఇళ్లకు ఒక రూపు ఇచ్చేందుకు ఎక్కడికక్కడ లక్ష్యాలను నిర్దేశించింది. 2014-19 మధ్యలో ఉండే ఈ తరహా లక్ష్యాలు మళ్లీ పునరావృతమయ్యాయి. అందులో ప్రత్యేకించి ఏలూరు జిల్లా నుంచే రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రమంలో గృహ నిర్మాణం పరుగులు పెట్టించాలని, ఆ మేరకు క్షేత్ర స్థాయి నుంచే వేగం పెంచేలా అధికారులను కదిలించేలా జిల్లా యంత్రాంగం కూడా చొరవ తీసుకుంటుంది.

కలెక్టర్ వెట్రిసెల్వి చొరవ

ఇప్పటివరకు గృహ నిర్మాణంలో ఉన్న ఒడిదుడుకులను అధిగమించి కొత్త ఇళ్లను భారీగా నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యాల వైపు కలెక్టర్ వెట్రిసెల్వి ఈ మధ్యనే కీలక నిర్ణయం తీసుకున్నారు. అసలు ఇప్పటి వరకు మంజూరైన ఇళ్లనే ఎందుకు పూర్తి చేయలేకపోయారు, దీనికి ఉన్న ప్రధాన అవరోధాలు ఏమిటి, కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యమా, లేకుంటే జిల్లా స్థాయిలో పెడసరి ధోరణి కారణమా అనే రీతిలో ఆరా తీశారు. వేల సంఖ్యలో ఇళ్ళను గాలికి వదిలేయడం ఏమిటని గృహ నిర్మాణ అధికారులను నిలదీశారు. పెండింగ్‌లో ఉన్న గృహాలతోపాటు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్ళ సంఖ్యను పరిగణనలోకి తీసుకుని ఎట్టి పరిస్థితుల్లోను నూరు రోజుల్లో పురోగతి సాధించేలా కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా గడిచిన ఐదేళ్లల్లోను ఈ తరహా లక్ష్యాలంటూ ఏనాడూ కనిపించలేదు. 2014-19 మధ్య తెలుగుదేశం హయాంలో ఇలాంటి లక్ష్యాలే ఉండేవి. ఇప్పుడు ఎలాగూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి ఆ దిశగానే క్షేత్ర స్థాయి నుంచే లక్ష్యాలను అధిగమించేందుకు వీలుగా వంద రోజుల్లో ఇళ్ళ లక్ష్యానికి శ్రీకారం చుట్టినట్టయ్యింది. కాని క్షేత్ర స్థాయిలో ఉన్న అనేక అవరోధాలను అధిగమించడం సాధ్యమా, కాదా అనేది ఈ నెలాఖరుకల్లా తేలిపోనుంది. రోజువారీ లక్ష్యాలను తాను స్వయంగా సమీక్షిస్తానని కలెక్టర్ ప్రకటించిన నేపథ్యంలో అధికారుల్లో దడ ఆరంభమైంది.

రోజుకు, మండలానికి 41 ఇళ్లు

ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించేలా ఏలూరు జిల్లా యంత్రాంగం కొత్త ఒరవడి ప్రారంభించింది. ఇప్పటికే కేటాయించిన పీఎంఏవై ఇళ్లల్లో 36,480 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 45,703 ఇళ్లు ఇంకా వివిధ దశల్లోనే ఉన్నాయి. ఈ క్రమంలోనే రోజుకు 337 ఇళ్లను ప్రస్తుత దశ నుంచి వంద రోజుల్లో పైకి తీసుకెళ్లాలని లక్ష్యంగా ఎంచుకున్నారు. ప్రతీరోజు ఒక్కో మండలంలో 41 ఇళ్లు పూర్తి చేయాలన్న మరో లక్ష్యం అధికారుల ముందు ఉంచారు. ఎలాగూ వివిధ దశల్లో ఉన్న 45 వేల ఇళ్లను శరవేగంగా పూర్తి చేసే దిశగా ఈ లక్ష్యాలను విధించారు. అంటే విజయదశమి నాటికే పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు జరిగేలా అందుకు అనుగుణంగానే గృహ నిర్మాణంలో వేగం పెంచుతున్నారు. వాస్తవానికి గృహ నిర్మాణ శాఖలో సిబ్బంది కొరత భారీగానే ఉంది. కాని ఇప్పుడు ఉచిత ఇసుక తోడవ్వడంతో కొంతలో కొంత గృహ నిర్మాణాలకు ఊతం వచ్చినట్టే. ఇసుక ఉచితంగా అందిస్తున్న తరుణంలో అందుబాటులో ఉన్న ఇసుకను ఎక్కడికక్కడ రప్పించి ఆ మేరకు వివిధ దశల్లో ఉన్న ఇళ్లను పూర్తి చేయవచ్చనే ఆలోచనలో యంత్రాంగం ఉంది. వాస్తవానికి గృహ నిర్మాణ శాఖలో ఇంతకుముందున్న జాప్యాన్ని కొంతలో కొంత తగ్గించి దానికి సమాంతరంగా పురోగతిని సాధించడమే లక్ష్యంగా ఎంచుకున్నారు. వర్షాకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం అంత సులభం కాకపోయినా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను కొంత వేగంగా పైకి తెచ్చేందుకు అనువైన వాతావరణం ఉన్నట్టుగానే భావిస్తున్నారు. ఇప్పటికే కుక్కునూరు, ఉంగుటూరులలో ఉచిత ఇసుక అందుబాటులో ఉంది. దీనిని బట్టి చూస్తే ఎక్కడికక్కడ అవరోధాలను అధిగమించి ఇళ్ల నిర్మాణానికి అనువైన పరిస్థితిని యంత్రాంగం కల్పిస్తోంది.

ఏలూరు డీఎస్పీగా శ్రావణ్‌కుమార్
బాధ్యతల స్వీకరణ



ఏలూరు క్రైం, ఆగస్టు 6 : ఏలూరు డీఎస్పీగా శ్రావణ్‌కుమార్ ఉద్యోగ బాధ్యతలు మంగళవారం మధ్యాహ్నం చేపట్టారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కైకలూరు, గణపవరం సీఐగా గతంలో పనిచేశారు. 2014లో డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన విజయవాడ ట్రాఫిక్ ఏసీపీగా, ఇంటిలిజెన్స్ డీఎస్పీ, ఉమ్మడి పశ్చిమ గోదావరిలో స్పెషల్ బ్రాంచ్‌లో డీఎస్పీగా పని చేశారు. అనంతరం 2022 నుంచి ఇప్పటి వరకు చిత్తూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీగా పని చేస్తున్నారు. ఇటీవల జరి గిన బదిలీల్లో ఏలూరు డీఎస్పీగా ప్రభుత్వం నియమిం చడంతో మంగళవారం ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ సిబ్బంది సమన్వయంతో శాంతి భద్రతలను పూర్తిగా పరిరక్షిస్తామన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన శ్రావణ్‌కుమార్‌కు ఏలూరు సీసీఎస్ సీఐ సీహెచ్‌వీ మురళీకృష్ణ, ఏలూరు సబ్ డివిజన్‌లోని సీఐలు ఏలూరు టూటౌన్ సీఐ ప్రభాకర్, త్రీటౌన్ సీఐ కె.శ్రీనివాసరావు, గణపవరం సీఐ ఎంవీ సుభాష్, భీమడోలు సీఐ బీటీ రవికుమార్, సబ్ డివిజన్ లోని ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీని, ఐజీని మర్యాదపూర్వకంగా కలిశారు.

కొనసాగుతున్న భారీ వర్షాలు


ఏలూరుసిటీ, ఆగస్టు 6 : నైరుతి రుతుపవనాల కారణంగానే జిల్లాలో పలు చోట్ల భారీగానే వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం తెల్లవారు ఝాము నుంచి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండానే వర్షాలు కురుస్తున్నాయి. ఇటీవల భారీగా కురిసిన వర్షాల వల్ల ముంపునకు గురైన పంటపొలాల్లో నీరు ఇంకా తీయక పోవడంతో ఆ ప్రాంతాల్లో వరి నారుమళ్ళు, నాట్లు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన 24 గంటల్లో జిల్లాలోనే అత్యధికంగా టీ.నరసాపురం మండలంలో 60.2 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా జిల్లాలో సరాసరి వర్షపాతం 18.7 మిల్లీ మీటర్లుగా నమోదైంది. లింగపాలెం 55.4, ద్వారకా తిరుమల 54, చింతలపూడి 45.2, కుక్కునూరు 39, కామవరపుకోట 35.6, దెందులూరు 19.4, ఉంగుటూరు 18.8, పెదవేగి 17.8, బుట్టాయిగూడెం 16.2, ఏలూరు అర్బన్ 15.4, ఏలూరు రూరల్ 14.8, చాత్రాయి 12.6, భీమడోలు 12.4, నూజివీడు 12.4, వేలేరుపాడు 12, పెదపాడు 11.8, ఆగిరిపల్లి 10.4, పోలవరం 9.6, కొయ్యగూడెం 8.4, నిడమర్రు 8.2, జీలుగుమిల్లి 8, జంగారెడ్డిగూడెం 5.8, కైకలూరు 2, కలిదిండి 1.8, మండవల్లి 0.8, ముదినేపల్లి 0.8 మి.మీ వర్షపాతం నమోదైంది



ద్వారకాతిరుమల మండలం దేవినేనివారిగూడెం వద్ద కాజ్‌వేపై ప్రవహిస్తున్న వర్షపునీరు

ఉధృతంగా గుర్రాల వాగు

ద్వారకా తిరుమల : అల్పపీడన ప్రభావంతో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి మండలంలోని దేవినేనివారిగూడెం వద్ద గుర్రాల వాగు ఉధృతంగా ప్రవహించింది. కాజ్‌వే పైనుంచి వర్షపునీరు ప్రవహించడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు భయపడ్డారు. తిమ్మాపురం, దేవినేనివారిగూడెం, వీరిశెట్టిగూడెం మీదుగా వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కొన్నేళ్లుగా పరిస్థితి ఇలానే ఉంటున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు.



ద్వారకా తిరుమల మండలం రామన్నగూడెం శివారులో రోడ్డుపై వెళ్తున్న వర్షపునీరు

తగ్గుముఖం పట్టిన గోదావరి

పోలవరం : ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద కొన్ని రోజులుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం మంగళవారం తగ్గుముఖం పట్టింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి 6,27,629 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేశారు. ఎల్‌ఎన్‌డీపేట కొవ్వాడ రిజర్వాయర్‌లో నీటిమట్టం 89.40 మీటర్లు నమోదైందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 120 క్యూసెక్కుల జలాలు దిగువకు విడుదల చేసినట్టు సిబ్బంది తెలిపారు.

జల్లేరు జలాశయం గేట్ల ఎత్తివేత

బుట్టాయగూడెం : మండలంలోని గుబ్బల మంగమ్మతల్లి జల్లేరు జలాశయం గేట్లను మంగళవారం సాయంత్రం ఎత్తి 400 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ డీఈ ఆనంద్, ఏఈలు సురేష్, తులసి తెలిపారు. ఏజెన్సీ అటవీ ప్రాంతంలో నిత్యం వర్షాలు కురుస్తున్నందున జలాశయానికి 400 క్యూసెక్కుల వరదనీరు వస్తోందని, జలాశయం నీటిమట్టం 217.80 ఎంటీఎస్‌కాగా ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 215.75 ఎంటీఎస్‌గా ఉన్నందున ఇన్‌ఫ్లో మొత్తాన్ని దిగువకు వదులుతున్నట్టు తెలిపారు. ఈ నెలలో గేట్లు ఎత్తడం ఇది రెండోసారి.

ఆక్వా రైతుల్లో ఆందోళన

కలిదిండి : వాతావరణంలో మార్పులతో ఆకాశం మేఘావృతమై చిరు జల్లులు పడడంతో ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా ఎండలు ఎక్కువగా వీచి ఆకస్మాత్తుగా వాతావరణం మారి వర్షం కురుస్తుండ డంతో చెరువుల్లో నీరు చల్లబడి ఆక్సిజన్ లోపించి రొయ్యలు చనిపోయే ప్రమా దం ఉండడంతో నిరంతరాయంగా చెరువుల్లో ఏరియేటర్లను తిప్పుతున్నారు. వర్షాల కారణంగా రొయ్యలకి వైరస్ సోకే ప్రమాదం ఉండడంతో పంట చేతికి వస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఆక్సిజన్ కొరత నివారణకు చెరువుల్లో ఆక్సిజన్ టాబ్లెట్లు వేస్తున్నారు.



కలిదిండిలో రొయ్యల చెరువుల్లో తిరుగుతున్న ఏరియేటర్లు

'మిగులు' ఎక్కువ 'కొరత' తక్కువ

'పని సర్దుబాటు' ప్రభావం సగం మంది టీచర్లపైనే ?!

స్కూల్ అసిస్టెంట్లుగా ఎస్జీటీల నియామకం

బాలింత మృతి

తమలోపం లేదంటున్న వైద్యాధికారిణి

టి.నరసాపురం పీహెచ్‌సీ వద్ద కుటుంబీకుల ధర్నా

విచారణ చేస్తాం : ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

86.25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

క్యాంపస్ మార్పునకు 829 మంది దరఖాస్తు

7

బాలికపై లైంగిక దాడి యత్నం అమానుషం : మంత్రి పార్థసారథి

-7లో

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం : డి.నం.1-55, రాజ్‌ప్రసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మజీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. CIN: U67120TG2007PLC053327, టెలిఫోన్ : 040-41413333, ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)- అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోనబడినట్టి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)- వారు తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకొనుటకు 30.06.2024న "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది మరియు ఏది అక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలముగా ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు తనఖాదారులు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

క్ర.సం.	ఖాతా	30.06.2024 నాటికి మొత్తం (రూ.లలో) బకాయి
1.	బి.హెచ్. అంజనేయ రాజు	రూ. 2,13,39,175/-
2.	శ్రీ కనుమూరి కాశీ రాజు	రూ. 2,13,46,315/-
3.	శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్	రూ. 2,13,63,885/-
4.	శ్రీ వి.వి.వి. సత్యనారాయణ	రూ. 2,18,40,895/-
5.	శ్రీ దండు సుబ్బరాజు	రూ. 4,61,65,243/-
6.	శ్రీ బోనం వెంకటేశ్వరరావు	రూ. 4,85,90,514/-
7.	శ్రీ బోనం శ్రీనివాసరావు	రూ. 4,61,87,573/-
8.	శ్రీ నేరెళ్ళ వెంకట రామమోహనరావు (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,02,382/-
9.	శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,43,061/-
10.	శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,15,513/-
11.	శ్రీ కనుమూరి కాశీ రాజు (గ్రీన్ కార్డ్)	రూ. 1,78,25,267/-
12.	శ్రీ ఓలేటి వెంకట సుబ్రమణ్యం	రూ. 10,31,24,528/-
13.	శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత	రూ. 10,33,93,623/-
14.	శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్	రూ. 10,33,49,665/-
15.	శ్రీ నేరెళ్ళ వెంకట రామమోహన్‌రావు	రూ. 10,33,12,256/-
	మొత్తం	రూ. 78,05,99,895/-

షెడ్యూలు ఆస్తుల అమ్మకం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.comలో ఆన్‌లైన్ వేలం అమ్మకం ద్వారా షెడ్యూల్ ఆస్తుల ఇ-వేలం అమ్మకం అధీకృత అధికారి ద్వారా జారీ చేయబడుతుంది. బిడ్ ఫారం దాఖలుకు చివరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెరుగుదల మొత్తం ఇ-వేలం సమయం, ఇ-వేలం తేది వివరాలు దిగువ తెలియజేయబడినవి:

ఇ-వేలం తేది: 10/09/2024 తనిఖీ తేదీ మరియు సమయం: 26/08/2024 ఉ.10.00 నుండి సా.05.00 గం., బిడ్ దాఖలుకు చివరి తేది: 09/09/2024న సా.05.00, కనీస బిడ్ ఇంక్రిమెంట్స్ రూ.1,00,000/- ఇ-వేలం సమయం: ఐటం నం.1: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. ఐటం నం.2: మ.12.30 గం. నుండి మ.01.30 గం. ఐటం నం.3: మ.02.00 గం. నుండి మ.03.00 గం. ఐటం నం.4 (లాట్): మ.03.30 గం. నుండి సా.04.30 గం. ఐటం నం.5 (లాట్): సా. 05.00 గం. నుండి సా.06.00 గం.	ఇ-వేలం తేది: 11/09/2024 తనిఖీ తేదీ మరియు సమయం: 26/08/2024 ఉ.10.00 నుండి సా.05.00 గం., బిడ్ దాఖలుకు చివరి తేది: 09/09/2024న సా.05.00, కనీస బిడ్ ఇంక్రిమెంట్స్ రూ.1,00,000/- ఇ-వేలం సమయం: ఐటం నం.6: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. ఐటం నం.7: మ.12.30 గం. నుండి మ.01.30 గం. ఐటం నం.8: మ.02.00 గం. నుండి మ.03.00 గం. ఐటం నం.9: మ.03.30 గం. నుండి సా.04.30 గం. ఐటం నం.10 (లాట్): సా.05.00 గం. నుండి సా.06.00 గం.

ఒకవేళ వేలం ముగింపు సమయంలో బిడ్ వేస్తే, ఇ-వేలం సమయం ప్రతీదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో ముగింపు సమయం ప్రతీదానికి 5 నిమిషాలు పొడిగించబడుతుంది.

సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవలసిందిగా బహిరంగంగా కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి: (1) శ్రీ ధరణీకృష్ణ సం.9948182222, ఇమెయిల్ ఐడి: (1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com

ఆసక్తి గల పాల్గొనుదారులు/బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauction.com మరియు www.paras.org.in/tenders దర్శించగలరు మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు వారి బిడ్ ఫారాలు దాఖలు చేయుటకు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించగలరు. ఆసక్తి గల పాల్గొనుదారులు దిగువ తెలిపిన సెక్యూర్డ్ క్రెడిటార్ ఇ-వేలం కలెక్షన్ అకౌంట్‌కు RTGS/NEFT/Fund Transfer ద్వారా బయానాను దాఖలు చేయవలెను.

ఖాతా నం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ శాఖ - పంజాగుట్ట హైదరాబాద్
ఐఎఫ్ఎస్‌సి కోడ్	UBIN0577901

ఆసక్తి గల బిడ్డర్లు అవసరమైన వివరాలు అనగా బయానా డిపాజిట్ రుజువు, పాన్ కార్డ్, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువు వంటి వాటితో పైన తెలిపిన ఇ-వేలం వెబ్‌సైట్‌లో తెలిపిన చివరి తేదీలోగా ఆన్‌లైన్‌లో బిడ్ ఫారాలను దాఖలు చేయాలని సూచించడమైనది. ఆసక్తి గల బిడ్డర్లు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పైన తెలిపిన డాక్యుమెంట్ల కాపీలతో సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలతోపాటు తగువిధంగా చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని దిగువ చిరునామా: అధీకృత అధికారి, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS), డోర్ నం.1-55, 4వ అంతస్తు, రాజప్రసాదము, మజీద్‌బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్- 500084 వారికి పంపవలెను. (తపాలా జాప్యాలు అనుమతించబడవు).

ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందు సంబంధిత SRO వద్ద వారి రిజిస్ట్రబిలిటీ మరియు ఆస్తి వివరాల గురించి తమకు తాము సంతృప్తి చెంది, ఆస్తులను దర్శించవలసిందిగా కూడా సూచించబడుతున్నారు.

ఆసక్తి గల పాల్గొనుదారులు ఇ-వేలం అమ్మకం టైటిల్ ఆస్తికి సంబంధించి తమకు తాము సంతృప్తి చెందవలసిందిగా మరియు తగు శ్రద్ధ వహించాల్సిందిగా ఇటీవలి తాజా రుణభారాలు మరియు టైటిల్ డీడ్స్ కాపీలు చూడవలసిందిగా, షెడ్యూలు ఆస్తిని తనిఖీ చేయవలసిందిగా సవివరమైన విచారణలు, నియమనిబంధనలు, మార్గదర్శకాలు కొరకు సీనియర్ మేనేజర్ (మొబైల్ నం.7032806200), ఇ-మెయిల్ ఐడి: yaseer@paras.org.in వారిని సంప్రదించాల్సిందిగా సూచించబడుతున్నారు.

స్థిరాస్తుల వివరణ

ఐటెం నం.	రిజర్వు ధర	బయానా
ఐటెం నం. 1	రిజర్వు ధర : రూ 1,25,00,000/-	బయానా: రూ. 12,50,000/-
శ్రీ వంకదారు సూర్యనారాయణకు చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, డి.నం. 20-91/46 సమీపాన, ఆర్.ఎస్ నం. 307/1 వద్ద గల 399.70 చ.గ.ల విస్తీర్ణ ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : పి. రంగారెడ్డికి చెందిన స్థలం, దక్షిణం : 20 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, పశ్చిమం: వి.సూర్యనారాయణ స్థలం, 399.70 చ.గ.లు, ఉత్తరం: ఎస్.కె. సిరాజుద్దీన్ స్థలం మరియు కాంపౌండ్ వాల్ & ఇతరుల స్థలం.		
ఐటెం నం. 2	రిజర్వు ధర : రూ 1,25,00,000/-	బయానా: రూ. 12,50,000/-
శ్రీ వంకదారు సూర్యనారాయణకు చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, డి.నం. 20-91/46 సమీపాన, ఆర్.ఎస్ నం. 307/1 వద్ద గల 399.70 చ.గ.ల విస్తీర్ణ ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు :వి.సూర్యనారాయణ స్థలం 399.70 చ.గ.లు, దక్షిణం : 20 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, పశ్చిమం: కె.నాగమురళీధర్ మరియు టి. నాగబాబు యొక్క భూమి, ఉత్తరం: ఎస్.కె. సిరాజుద్దీన్ కాంపౌండ్ వాల్.		
ఐటెం నం. 3	రిజర్వు ధర : రూ 5,50,00,000/-	బయానా: రూ. 55,00,000/-
మెసర్స్ కాశీనాథ్ ఆగ్రోటెక్ ప్రై.లిమిటెడ్ పేరున గల 1034 చ.గ.లు లేదా 864.58 చ.మీ.లు, లేదా 21.30 సెంట్లు విస్తీర్ణంతో పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం, భీమవరం మునిసిపాలిటీ, కొత్త వార్డు నం. 21, పాత వార్డు నం. 5, ఆర్ఎస్ నం. 398 వద్ద గల ఖాళీ స్థలం యావత్తు. సరిహద్దులు: తూర్పు : రాజా వీధి, దక్షిణం : 20-00 వెడల్పు ఉమ్మడి బోవ, పశ్చిమం: పద్మ కాంప్లెక్స్‌కు చెందిన స్థలం, ఉత్తరం: గ్రామకంఠం అమ్మవారి స్థలం.		
ఐటెం నం. 4 (ఏ నుండి ఎన్ వరకు ఒక లాట్)	రిజర్వు ధర : రూ 8,91,00,000 /-	బయానా: రూ. 89,10,000/-
ఏ) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ పేరున గల పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల 1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 వెడల్పు రోడ్, దక్షిణం : శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్‌కు చెందిన స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్‌కు చెందిన స్థలం.		
బి) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల 1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 వెడల్పు రోడ్, దక్షిణం : శ్రీ ఎన్.హెచ్. నాగకుమార్ స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: శ్రీ ఎన్.హెచ్. నాగకుమార్ స్థలం.		
సి) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ పేరున గల పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల 2274.8 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం : శ్రీ ఎన్.హెచ్. నాగకుమార్ స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం:కనుమూరి ప్రవీణ్ మరియు ఇతరుల స్థలం.		
డి) శ్రీ వేములపల్లి వీర వెంకట సత్యనారాయణ పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల 1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 వెడల్పు రోడ్, దక్షిణం : వివివి సత్యనారాయణ స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం:ఎన్‌హెచ్.నాగకుమార్ స్థలం.		
ఇ) శ్రీ వేములపల్లి వీర వెంకట సత్యనారాయణ పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల 1936 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 వెడల్పు రోడ్, దక్షిణం : కె.కాసిరాజు స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం:వి.వి.వి సత్యనారాయణ స్థలం		
ఎఫ్) శ్రీ కె.కాసిరాజు పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం.లు 1-115 సమీపాన ఆర్ ఎస్.నం. 114/2బి, 114/2ఎ, 117/1బి1, 117/1బి2 వద్ద గల 1936.00 చ.గ.లు విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 వెడల్పు రోడ్, దక్షిణం : కె.కాసిరాజు స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం:వి.వి.వి సత్యనారాయణ స్థలం.		
జి) శ్రీ కె.కాసిరాజు యొక్క ఎ.0-40 సెంట్లు లేదా 1936 చ.గ.లు ఆస్తి విస్తీర్ణంతో పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, ఎనమదూరు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 వెడల్పు రోడ్, దక్షిణం : బోదె, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: కనుమూరి కాసిరాజు స్థలం.		
హెచ్) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ యొక్క ఎ.0.40 సెంట్లు లేదా 1936 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం, ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : 40-00 వెడల్పు రోడ్, దక్షిణం: వి.వి.వి సత్యనారాయణ స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: ఎన్.హెచ్.నాగకుమార్ స్థలం.		
ఐ) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం. 1-115 సమీపాన, ఆర్ ఎస్.నం. 113/2బి, వద్ద గల 2032.80 చ.గల. విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, దక్షిణం: ఎస్‌వీఆర్. సుజాత స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: రోడ్.		
జె) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం. 1-115 సమీపాన, ఆర్ ఎస్.నం. 127/1, 127/4 వద్ద గల 1355.20 చ.గల. విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, దక్షిణం: సంజన ఎంటర్‌ప్రైజెస్ స్థలం, గొట్టుముక్కల అప్పలరాజు భూమి, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం.		
కె) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున గల భీమవరం, యనమదుర్రు గ్రామం, డి.నం. 1-115 సమీపాన, ఆర్ ఎస్.నం. 114/2బి, 114/2ఎ, 117/1బి1 & 117/1బి2 వద్ద గల 1936.00 చ.గల. విస్తీర్ణం (వ్యవసాయేతర) నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : ఇరిగేషన్ బోదె, దక్షిణం: ఎన్.హేమంత్ నాగ కుమార్ స్థలం, పశ్చిమం: రోడ్, ఉత్తరం: కనుమూరి ప్రవీణ్ వగైరాల స్థలం.		
ఎల్) శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ యొక్క ఎ.0.40 సెంట్లు లేదా 1936 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 114/2ఎ, 114/2బి, 117/1బి2, 117/1బి1 వద్ద గల ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : ఇరిగేషన్ బోదె, దక్షిణం:ఇరిగేషన్ బోదె, పశ్చిమం: రోడ్, ఉత్తరం: ఎన్.వి. రుక్మిణి సుజాత స్థలం.		
ఎమ్) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత యొక్క ఎ. 0-39 సెంట్లు లేదా 1887.6 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 127/1, 127/4 నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, దక్షిణం: ఎస్.వి.ఆర్. సుజాత స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం.		
ఎన్) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత యొక్క ఎ. 0-42 సెంట్లు లేదా 2032.8 చ.గ.ల ఆస్తి విస్తీర్ణంతో ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామం వద్ద గల ఆర్ ఎస్.నం. 113/2బి నివాసిత ఖాళీ భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు : భీమవరం నుండి గొల్లవాని తిప్ప రోడ్, దక్షిణం: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం, పశ్చిమం: ఇరిగేషన్ బోదె, ఉత్తరం: ఎన్.వి.ఆర్. సుజాత స్థలం.		
ఐటెం నం. 5 (ఏ నుండి డి వరకు ఒక లాట్)	రిజర్వు ధర : రూ 2,40,00,000/-	బయానా: రూ. 24,00,000/-
ఏ) శ్రీ నేరెళ్ళ వెంకట రామ మోహన్ రావు పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-401) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలోని మెసర్స్ ఎస్.వి.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లో 1143.5 చ.అ.లు ప్లింత్ ఏరియాతో ఎస్.వి.ఆర్ టవర్స్‌లో ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66 సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 25 చ.గజాలు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్ నం. 401 యావత్తు. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: జె.పి.రోడ్, పశ్చిమం: పెన్మెత్స అనంతరాజు స్థలం మరియు ప్రహరీ గోడ, ఉత్తరం: ఫ్లాట్ నం. 402.		
బి) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-402) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలో, 1143.5 చ.అ.లు ప్లింత్ ఏరియాతో ఎస్.వి.ఆర్ టవర్స్‌లో ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66 సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 25 చ.గజాలు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్ నం. 402 యావత్తు. సరిహద్దులు: తూర్పు:కామన్ కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నం. 401, పశ్చిమం: పెన్మెత్స అనంత రాజు స్థలం మరియు ప్రహరీగోడ, ఉత్తరం: 3వ అంతస్తులో ఫ్లాట్ నం. 403, కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్		
సి) శ్రీ నేరెళ్ళ వెంకట రామ మోహన్ రావు పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-403) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలోని మెసర్స్ ఎస్వీఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా నిర్మించబడిన అపార్ట్‌మెంట్‌లో 930 చ.అ.లు ప్లింత్ ఏరియాతో ఎస్.వి.ఆర్ టవర్స్‌లో ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66 సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 20 చ.గ.లు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్ నం. 403 యావత్తు. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నం. 402, కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్ ఏరియా, పశ్చిమం: పెన్మెత్స అనంతరాజు స్థలం మరియు ప్రహరీగోడ, ఉత్తరం: ఫ్లాట్ నం. 404.		
డి) శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత పేరున కలిగిన భీమవరం ఎస్ఆర్‌వో పరిధులలోని మరియు పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం మునిసిపల్ ఏరియా వద్ద గల డోర్ నం. 2-1-50/9 (ఎఫ్-404) కలిగిన స్థలం సదరు దక్షిణం వైపు 562.03 చ.గజాలలో మెసర్స్ ఎస్వీఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా నిర్మించబడినట్టి 930 చ.అ.లు ప్లింత్ ఏరియాతో ఎస్.వి.ఆర్ టవర్స్‌లో ఆర్ఎస్ నం. 110/21లో ఎ.0-66 సెంట్ల మొత్తంలో దక్షిణం వైపు 0-24 సెంట్లలో పశ్చిమం వైపు ఎ.0-12 1/2 సెంట్లలో దక్షిణం వైపు 584.86 చ.గజాలు మొత్తంలో 562.03 చ.గజాలలో 20 చ.గజాలు అవిభాజ్య వాటా విస్తీర్ణంతోపాటు 3వ అంతస్తులోని రెండు బెడ్ రూమ్స్ ఫ్లాట్. ఫ్లాట్ నం. 404 యావత్తు. సరిహద్దులు: తూర్పు:కామన్ కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నం. 403, పశ్చిమం: పెన్మెత్స అనంత రాజు స్థలం మరియు ప్రహరీగోడ, ఉత్తరం: కుచంపూడి అప్పల నరసమ్మ ప్రహరీ గోడ.		
ఐటెం నం. 6	రిజర్వు ధర : రూ 1,50,00,000/-	బయానా: రూ. 15,00,000/-
శ్రీ కొత్త సుబ్బారావు పేరున కలిగిన 852.83 చ.గ.ల విస్తీర్ణం భీమవరం, రెడ్డి కాలనీ, సెయింట్ ఆన్స్ స్కూల్ ఎదురుగా (పాత మాంటిస్సోరీ స్కూల్) ఎదురుగా, ఆర్ఎస్ నం. 473 వద్ద గల నివాసిత ఖాళీ భూమి (వ్యవసాయేతర) సరిహద్దులు: తూర్పు : ఎమ్. వెంకట్రామయ్య భూమి : 86-00 అడుగులు, పశ్చిమం: ఉమ్మడి లేన్ 86 అడుగులు, దక్షిణం: కె. శ్రీనివాస్ యొక్క ప్లాట్ నం. 38లో స్థలం:95.00 అడుగులు, ఉత్తరం: కె.టి.ఇ. అంజనీ దేవి యొక్క ప్లాట్ నం. 40 లో స్థలం: 84.00 అడుగులు		
ఐటెం నం. 7	రిజర్వు ధర : రూ 90,00,000/-	బయానా: రూ. 9,00,000/-
శ్రీ బోనం వెంకటేశ్వరరావు పేరున కలిగిన ఆంధ్రప్రదేశ్ - 534447, ప.గో.జిల్లా, జంగారెడ్డి గూడెం, ఆర్.ఎస్.నం. 10/1, వేగవరం వద్ద గల నివాసిత ఖాళీ ప్లాట్ల నం.లు 52 (99 చ.గ.లు), 53 (174 చ.గ.లు), 54 (167 చ.గ.లు), 55 (162 చ.గ.లు), 56 (157 చ.గ.లు), 57 (360 చ.గ.లు), 58 (369 చ.గ.లు), 59 (200 చ.గ.లు), 60 (200 చ.గ.లు), 61 (200 చ.గ.లు), 62 (200 చ.గ.లు), 63 (200 చ.గ.లు), 64 (100 చ.గ.లు), 73 (200 చ.గ.లు), 74 (200 చ.గ.లు), 75 (200 చ.గ.లు), 76 (200 చ.గ.లు), 77 (369 చ.గ.లు), 78 (369చ.గ.లు), 79 (200 చ.గ.లు), 80 (200 చ.గ.లు), 81 (200 చ.గ.లు), 82 (200 చ.గ.లు), 83 (200 చ.గ.లు), (మొత్తం విస్తీర్ణం: 5126 చ.గ.లు)		
ఐటెం నం. 8	రిజర్వు ధర : రూ 90,00,000/-	బయానా: రూ. 9,00,000/-
శ్రీ బోనం శ్రీనివాసరావు పేరున కలిగిన పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, వేగవరం గ్రామం, ఆర్.ఎస్.నం. 10/1లో ఖాళీ ప్లాట్ నం.లు 17 (211 చ.గ.లు), 18 (267 చ.గ.లు), 21 (262 చ.గ.లు), 22 (271 చ.గ.లు), 29 (271 చ.గ.లు), 30 (212 చ.గ.లు), 31 (313 చ.గ.లు), 32 (534 చ.గ.లు), 36 (314 చ.గ.లు), 37 (264 చ.గ.లు), 38 (237 చ.గ.లు), 39 (355 చ.గ.లు), 40 (419 చ.గ.లు), 41 (323 చ.గ.లు), 42 (204 చ.గ.లు), 43 (200 చ.గ.లు), 44 (200 చ.గ.లు), 45 (200 చ.గ.లు) (మొత్తం విస్తీర్ణం: 5057 చ.గ.లు)		
ఐటెం నం. 9	రిజర్వు ధర : రూ 90,00,000/-	బయానా: రూ. 9,00,000/-
ఏ) శ్రీ దండు సుబ్బరాజు పేరున కలిగిన ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, వేగవరం గ్రామం యొక్క ఆర్.ఎస్.నం. 10/1 వద్ద ఖాళీ స్థలాల ప్లాట్ నం.లు. 46 (204) చ.గ.లు, 47 (246 చ.గ.లు), 84 (202 చ.గ.లు), 87 (200 చ.గ.లు), 88 (200 చ.గ.లు), 89 (200 చ.గ.లు), 90 (200 చ.గ.లు), 91 (369 చ.గ.లు), 92 (257 చ.గ.లు), 93 (257 చ.గ.లు), 94 (306 చ.గ.లు), 95 (371 చ.గ.లు), 96 (334 చ.గ.లు), 97 (301 చ.గ.లు), 98 (271 చ.గ.లు),99 (231 చ.గ.లు), 100 (195 చ.గ.లు), 101 (175 చ.గ.లు), 102 (227 చ.గ.లు), 64 (100 చ.గ.లు) మరియు 65(200 చ.గ.లు) (మొత్తం విస్తీర్ణం: 5046 చ.గ.లు)		
ఐటెం నం. 10 (ఏ&బి కొరకు ఒక లాట్)	రిజర్వు ధర : రూ 2,25,00,000/-	బయానా: రూ. 22,50,000/-
ఏ) శ్రీ ఓలేటి వెంకట సుబ్రమణ్యం పేరున కలిగిన 6437.20 చ.గ.ల కృష్ణా జిల్లా, కైకలూరు మండలం, రామవరం గ్రామం వద్ద గల పాత ఆర్ ఎస్. నం. 28/1ఎ, మరియు ప్రస్తుత ఆర్.ఎస్.నం. 28/1బిలో ఎ.2-48 1/2 సెంట్లలో జరాయితీ భూమి యొక్క ఎ.1-90 సెంట్ల విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు:ఇరిగేషన్ కెనాల్ మరియు పుంత, దక్షిణం: దరఖాస్తుదారు/హక్కుదారుకు విక్రయించిన భూమి, పశ్చిమం: యలమంచిలి వెంకటేశ్వర ప్రసాద్ మరియు ఇతరుల భూమి, ఉత్తరం: శీతనపల్లి ఇరిగేషన్ కెనాల్.		
బి) శ్రీ ఓలేటి వెంకట సుబ్రమణ్యం పేరున కలిగిన 2761.20 చ.గ.ల కృష్ణా జిల్లా, కైకలూరు మండలం, రామవరం గ్రామం వద్ద గల ఆర్ ఎస్. నం. 28/2 లో ఎ.023 సెంట్లు & ఆర్.ఎస్.నం. 28/1బిలో ఎ.0-58 1/2 సెంట్లలో వ్యవసాయేతర అవసరాలకు మార్చిన జరాయితీ భూమి యొక్క ఎ.0-81 1/2 సెంట్ల విస్తీర్ణ స్థలం. ఏరియా స్థలం సరిహద్దులు: ఎ.0.58 1/2 సెంట్ల విస్తీర్ణం తూర్పు:ఇరిగేషన్ కెనాల్ మరియు పుంత, దక్షిణం: గోలి ముక్తు పాండు భూమి, పశ్చిమం: సీలింగ్ భూమి, ఉత్తరం: ఎ.0.23 సెంట్ల విస్తీర్ణంలో దరఖాస్తు దారు ద్వారా కొనుగోలు చేసిన భూమి, తూర్పు:ఇరిగేషన్ కెనాల్ మరియు పుంత, దక్షిణం: దరఖాస్తుదారు ద్వారా కొనుగోలు చేసిన భూమి, పశ్చిమం: దరఖాస్తుదారు ద్వారా కొనుగోలు చేసిన భూమి, ఉత్తరం: దరఖాస్తుదారు ద్వారా కొనుగోలు చేసిన భూమి.		

అమ్మకం యొక్క సవివర నియమ నిబంధనల కొరకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.paras.org.in/tenders దర్శించగలరు.

తేది: 29.07.2024, ప్రదేశం : హైదరాబాద్ అధీకృత అధికారి

17 నుంచి 20 వరకూ శ్రీవారి దివ్యపవిత్రోత్సవాలు

ఆయా రోజుల్లో నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలు రద్దు



ద్వారకాతిరుమల, ఆగస్టు 6 : చిన్నతిరుమలేశుని దివ్యపవిత్రోత్సవాలు శ్రీవారి సన్నిధిలో ఈ నెల 17 నుంచి 20 వరకూ నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహిం చననట్లు ఆలయ ఈఓ వి.త్రినాధరావు తెలిపారు. ఏడాది పొడవునా ఆలయంలో తెలిసీ తెలియక జరిగిన తప్పుల ప్రాయఃచిత్తం నిమిత్తం ఏటా వీటిని నిర్వహించడం సంప్రదాయబద్ధమైంది. ఉత్సవాల్లో భాగంగా 17 సాయంత్రం అంకురార్పణ, 18న పవిత్రాధివాసం, 19న పవిత్రారోపణ, 20న జరిగే శ్రీమహాపూర్ణాహుతితో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఉత్సవాలు జరిగే ఆయా రోజుల్లో శ్రీవారి నిత్యార్జిత కల్యాణాలు. ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు ఈఓ వివరించారు.

రోహిత్ వర్మకు బాడీ బిల్డింగ్‌లో 5వ ర్యాంక్



రోహిత్‌వర్మను అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీనివాస్

భీమవరం ఎడ్యుకేషన్, ఆగస్టు 6 : స్థానిక శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం బీబీఏ చదువుతున్న విద్యార్థి చింత రోహిత్‌వర్మకు స్టేట్ లెవల్ మిస్టర్ ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్-2024లో 5వ ర్యాంక్ వచ్చిందని కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కళాశాలలో రోహిత్‌వర్మను మంగళవారం ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బీఈవీఎల్ నాయుడు, ప్రిన్సిపాల్ ఎ.అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.సురేష్, అధ్యాపకులు, సిబ్బంది రోహిత్‌వర్మను అభినందించారు.

15 నుంచి క్యాన్సర్ పై సర్వే

భీమవరం టౌన్, ఆగస్టు 6 : క్యాన్సర్ కేసులను ముందుగానే గుర్తించేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల 15 నుంచి క్యాన్సర్ గుర్తింపు సర్వే చేపట్టనున్నారు.ప్రజలకు క్యాన్సర్‌పై అవగామనకల్పించటంతోపాటు వ్యాధినిర్ధరాణ పరీక్షలు కూడా చేయనున్నారు. జిల్లాలో మొత్తం జనాభ 19 లక్షల 83 వేల 908 మంది జనాభా ఉన్నట్లుగా నిర్ధారించారు. ఇందులో 30 ఏళ్ల పైబడి 9 లక్షల 52 వేల 275 మందిని సర్వే చేయానున్నారు. ఏఎన్‌ఎంలు ఎఎస్‌హచ్‌ఓలు సీహెచ్‌ఓలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారు. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్‌పై వివరాలు సేకరించనున్నారు. ఈ సర్వేలో వచ్చిన వివరాలు ఆధారంగా లక్షణాలుంటే వాటిని ఎస్‌గా గుర్తించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ సర్వే కోసం ఇప్పటికే అధికారులకు, సిబ్బందికి శిక్షణ కూడాపూర్తి చేశారు. 100 మంది మెడికల్ ఆఫీసర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎంలు కలిపి 603 మందితోపాటు మరో ఆరుగురికి శిక్షణ ఇచ్చారు. సర్వేకు కన్వీనర్‌గా డీఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ మహేశ్వరరావు వ్యవహరించనున్నారు. ప్రోగ్రాం ఆఫీసర్‌గా డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి పర్యవేక్షించనున్నారు. ఇందులో వివరాలు త్వరలో తెలియనున్నాయి.

బాలింత మృతి

- తమలోపం లేదంటున్న వైద్యాధికారిణి
- టి.నరసాపురం పీహెచ్‌సీ వద్ద కుటుంబీకుల ధర్నా
- విచారణ చేస్తాం : ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో నాగేశ్వరరావు



మృతదేహంతో టి.నరసాపురం పీహెచ్‌సీ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు, మృతురాలు అలివేలుమంగ (ఫైల్)(ఇన్‌సెట్)

టి.నరసాపురం, ఆగస్టు 6 : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా సరైన సమయంలో సరియైన వైద్యం అందక బాలింత వగ్గెల అలివేలు మంగ(23) మృతి చెందింది. ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహించిన కుటుంబీకులు ప్రభుత్వాస్పత్రి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని ధర్నా చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళనకారులతో, వైద్యులతో చర్చించారు. మృతురాలి భర్త రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన పై కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అల్లూరి సీతారామరాజు మెట్ట గ్రామానికి చెందిన వగ్గెల అలివేలు మంగ(23)కు గత జూలై 27న జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రిలో సిజేరియన్ ఆపరేషన్ జరిగి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ నెల 5వ తేదీన ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అదే రోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆమె అనారోగ్య పరిస్థితుల కారణంగా టి.నరసాపురం పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో చింతలపూడి ఏరియా ఆస్పత్రికి అంబులెన్స్‌లో తీసుకురాగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. బంధువులు ఆమె భౌతిక కాయంతో టి.నరసాపురం పీహెచ్‌సీ దగ్గర ధర్నాకు దిగారు.

వైద్యులే కారణం : భర్త ఆరోపణ

వైద్యుల నిర్లక్ష్యమే అలివేలు మంగ మృతికి కారణమని మృతురాలి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. మృతదేహంతో ప్రభుత్వాస్పత్రి వద్ద ధర్నాకు దిగారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మృతురాలి భర్త రాము మాట్లాడుతూ తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్య అలివేలు మంగను ఆస్పత్రికి తీసుకువెళ్ళగా ఆస్పత్రి గేటు వేసి ఉందని, ఎంతసేపు గేట్లు బాదినా ఎవరూ స్పందించలేదన్నారు. 15 నిమిషాల తరువాత గేటు తీసుకుని లోపలికి వెళ్లి వాచ్‌మెన్‌ని లేపామన్నారు. దీంతో స్టాఫ్ నర్సు వచ్చిందని ఎటువంటి వైద్య సహాయం చేయలేదన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో వైద్యం అందించలేదని అందుకే తన భార్య చనిపోయిందని రాము చెబుతున్నారు. కాగా బాధితులకు సీపీఎం నాయకులు మద్దతు పలికారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళన కారులతో చర్చించారు. మృతురాలి భర్త రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం చింతలపూడి తరలించారు. విషయం తెలుసుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తక్షణం స్పందించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడారు. సంఘటన పై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

మా సిబ్బంది నిర్లక్ష్యం లేదు

అయితే వైద్య సహాయం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం లేదని పేషెంట్‌ని తీసుకొచ్చిన తరువాత స్టాఫ్‌నర్సు కొన్ని పరీక్షలు చేసి సెలైన్ పెట్టేందుకు ప్రయత్నించేలోపు కుటుంబీకులు పేషెంట్‌ని తీసుకువెళ్ళి పోయారని, మళ్ళీ గంట తరువాత వచ్చారని మండల వైద్యాధికారి కల్పనారాణి చెబుతున్నారు. కాగా సమాచారం తెలుసుకున్న జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో నాగేశ్వరరావు ప్రభుత్వాస్పత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు చేపడతామన్నారు.

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

WANTED
★ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20k. 8977639662 / 8977639663 AJH-15794

వధువు కావలెను
★ కుల పట్టింపు లేదు / 35 సం. / ఏకైక కుమారుడు / MBA / ప్రైవేట్ ఉద్యోగం / ఎత్తు 5.5 / అందమైన అబ్బాయికి 1వ & 2వ వధువు కావలెను. (పిల్లలు ఉన్నా OK) Direct - 9298450641 AJH-15792

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విచారణలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌తో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

'మిగులు' ఎక్కువ - 'కొరత' తక్కువ

- 'పని సర్దుబాటు' ప్రభావం సగం మంది టీచర్లపైనే ?!
- స్కూల్ అసిస్టెంట్లుగా ఎస్జీటీల నియామకం



ఏలూరు అర్బన్, ఆగస్టు 6 : టీచర్ల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ (పని సర్దుబాటు) ప్రభావం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు సగం మందిపై మాత్రమే పడుతుందని ప్రాథమిక సంకేతాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరతను నివారించేందుకు వర్క్ అడ్జెస్ట్‌మెంట్‌ను ప్రభుత్వం చేపట్టిన విషయం విదితమే. ఆ మేరకు ఈ నాలుగో తేదీని ప్రామాణికంగా తీసుకుని పాఠశాలల్లో ఉపాధ్యాయుడు, విద్యార్థుల సంఖ్య నిష్పత్తిని లెక్కగట్టి మిగులు (సర్‌ప్లస్) టీచర్లను కొరతవున్న స్కూళ్ళకు సర్దుబాటు చేయడానికి నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇప్పటికే టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం(టిస్) అప్‌డేట్ ప్రక్రియను ముగించగా, ఆ డేటాను డీడీవోలు కన్ఫర్మ్ చేసేపని మంగళవారం జరిగింది. ఇక పాఠశాలలవారీగా ప్రభుత్వం వద్ద ఉన్న యూడైస్ డేటాను అప్‌డేట్ చేసి సంబంధిత స్కూలులో ఖచ్చితంగా ఉన్న విద్యార్థుల సంఖ్యను తేల్చనున్నారు. ఇది ముగిసిన వెంటనే వర్క్ అడ్జెస్ట్‌మెంట్‌ను చేపడతారు. ఆ ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రస్తుతం సుమారు 1400 మంది ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు సర్‌ప్లస్‌గా ఉన్నట్టు ప్రాథమిక అంచనాగా ఉంది. తుది లెక్కల ప్రకారం ఈ సంఖ్యలో కొద్దిపాటి మార్పులు ఉండవచ్చు. వీరందరినీ కొరతవున్న పాఠశాలలకు వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కింద సర్దుబాటు చేయడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 652కి మించి అన్ని కేడర్లలోనూ లేవు. అంటే దాదాపు సగం మందిని సర్దుబాటు చేయడానికి వీలు ఉండక పోవచ్చునని భావిస్తున్నారు. ఇక సెకండ్ మెథడాలజీ ప్రకారం ఎస్జీటీలనే స్కూల్ అసిస్టెంట్లుగా ఆయా సబ్జెక్టుల్లో వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కింద సర్దుబాటు చేద్దామనుకున్నా దాదాపు సగం మంది వర్కింగ్ ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్‌లకు పని సర్దుబాటును వర్తింపజేయడం సాధ్యంకాక పోవచ్చునని తెలుస్తోంది. ఇలా సర్‌ప్లస్‌గా గుర్తించిన టీచర్లను ఆయా మండలాలవారీగా సర్దుబాటు చేయడానికి ప్రాధాన్యతా క్రమంలో తొలుత మండల పరిధి, ఆ తర్వాత సమీప మండలం, ఆ తదుపరి డివిజన్, జిల్లా పరిధిలో నియమించేందుకు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానాన్ని అనుసరించనున్నట్టు సమాచారం. ఈ నెల 15 తర్వాతే వర్క్ అడ్జెస్ట్‌మెంట్ ప్రక్రియ కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నారు. మొత్తం మీద ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం సర్‌ప్లస్‌గా గుర్తించే వర్కింగ్ ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లలో దాదాపు సగం మందిపై మాత్రమే ప్రభావం చూపుతుం దని, మిగతా వారంతా ఎక్కడివారక్కడే విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితులు ఉంటాయని సమాచారం. అయితే దీనికి సంబంధించి ఇంతవరకు అధికారిక ప్రకటన లేవీ లేవు.

86.25 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

దేశవరం వద్ద 75 క్వింటాళ్లు, కొప్పులవారిగూడెం 11.25 క్వింటాళ్లు



దేశవరంలో పట్టుకున్న రేషన్ బియ్యంతో అధికారులు

చింతలపూడి, ఆగస్టు 6: విజిలెన్స్ అధికారులకు వచ్చిన సమాచారంతో చింతలపూడి మండల దేశవరం గ్రామం వద్ద మంగళవారం తెల్లవారుజామున దాడి చేసి అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన 75 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు వాహనాల నుంచి రేషన్ బియ్యాన్ని ఒక లారీలోకి లోడ్ చేస్తుండగా గుర్తించి పట్టుకున్నామని విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. రూ. మూడు లక్షల విలువైన బియ్యం, రూ.24 లక్షల విలువ గల వాహనాలను సీజ్ చేసి, ఆరుగురి పై కేసు నమోదు చేశామని తెలిపారు. కాకినాడకు చెందిన సామిరెడ్డివీరవెంకట్రావు, బుజ్జి, దేశవరం గ్రామానికి చెందిన కటారి చెన్నారావు, చోడిశెట్టి మహేష్, చోడిశెట్టి సతీష్, ఆకుల వీరబాబుపై కేసులు నమోదు చేశామన్నారు. చింతలపూడి సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దార్ జరీనా, వీఆర్వోలు పాల్గొన్నారు.

● పెదవేగి : అక్రమంగా తరలిస్తున్న 11.25 క్వింటాళ్ళ రేషన్ బియ్యంను, వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ సీఐ పి.శివరామకృష్ణ తెలిపారు. కూచింపూడి నుంచి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్‌కు వచ్చిన సమాచారంతో కొప్పులవారిగూడెం దగ్గర బొలేరో వ్యాన్‌ను తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 11.25 క్వింటాళ్ళ రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి, స్వాధీనం చేసుకుని, వాహనాన్ని సీజ్ చేశామని సీఐ తెలిపారు. బియ్యం తరలిస్తున్న తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం ఘంటావారిగూడేనికి చెందిన ఉన్నమట్ల వెంకటరమణను ప్రశ్నించగా పెదవేగి మండలం కూచింపూడికి చెందిన కొనకళ్ళ రాంబాబు దగ్గర రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, నల్లజర్ల పరిసర ప్రాంతాల్లో చేపల చెరువులు, కోళ్ళఫారాలకు తరలిస్తున్నట్లు చెప్పాడని సీఐ తెలిపారు. బియ్యం విలువ రూ.46 వేలు కాగా బొలేరో వ్యాన్ విలువ రూ. నాలుగు లక్షలు ఉంటుందన్నారు. దీనిపై రేషన్ బియ్యం అక్రమంగా విక్రయిస్తున్న రాంబాబుతో పాటు కొప్పులవారిగూడేనికి చెందిన ఉప్పులూరి చిరంజీవి అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశామని సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ దాడిలో సివిల్ సప్లయ్ ఏఎస్‌వో వై.ప్రతాప్‌రెడ్డి, వీఆర్వో అమర్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి యత్నం అమానుషం

దోషిని కఠినంగా శిక్షిస్తాం : మంత్రి పార్థసారధి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

నూజివీడు, ఆగస్టు 6: అభం శుభం తెలియని చిన్నారిపై లైంగిక దాడికి యత్నించటం అమానుషమని, దోషిని కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను, కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చిన్నారి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా యంత్రాంగాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను దోషులను పట్టుకోవాలని ఆదేశించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత కూడా ఈ విషయంపై వెంటనే స్పందించి పోలీస్ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారన్నారు. బాలికకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పినట్టు మంత్రి వివరించారు.

లారీ క్లీనర్ దుశ్చర్య...

నూజివీడు మండలంలోని ఒక గ్రామంలో బాలికను అపహరించి అత్యాచారయత్నానికి పాల్పడిన నిందితుడిని సోమవారం రాత్రి నూజివీడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా మాచర్ల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఆదివారం ఒక లారీ గ్రామానికి వచ్చింది. లారీ డ్రైవర్, క్లీనర్ జయరావు మధ్య ఏదో విషయంపై గొడవ జరిగి, క్లీనర్ ఆదివారం మధ్యాహ్నం లారీ దగ్గర నుంచి వెళ్ళిపోయాడు. అదేరోజు రాత్రి 2 గంటల సమయంలో బాలిక నివాస గృహం సమీపంలో క్లీనర్ జయరావు ఒక సంచితో నడిచి వెళుతున్న దృశ్యం సమీపంలోని ఒక సీసీ కెమెరాలో రికార్డు అయి ఉంది. దీని ఆధారంగా వచ్చిన పని పూర్తికాకపోవడంతో గ్రామంలోనే ఉన్న డ్రైవర్ నుంచి క్లీనర్ సమాచారంను పోలీసులు సేకరించారు. నిందితుడు రెంటచింతలలో ఉన్నట్లు గుర్తించి సోమవారం రాత్రి అక్కడికి వెళ్ళి నిందితుడిని అదుపులోకి తీసుకుని నూజివీడు తీసుకువచ్చినట్లు సమాచారం. నిద్రిస్తున్న బాలికను నిందితుడు అపహరించి సమీపంలోని పామాయిల్ తోటలోకి తీసుకుని వెళ్ళి కాళ్లపట్టీలు లాక్కుని బాలికను వివస్త్రను చేసి కొట్టి, పక్కనే ఉన్న ముళ్ళకంచెలోకి విసిరి వెళ్ళినట్లుగా సమాచారం చక్కర్లు కొడుతోంది. గాయాలపాలైన బాలిక ఏడుస్తూ రహదారిపైకి రాగానే సమీప నివాస గృహంలో ట్రాక్టర్ పనిచేసుకుంటున్న ఒక రైతు గమనించి బాధిత బాలికకు తన మనుమరాలి గౌను తొడిగి ఆమె ఇంటికి చేర్చాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు వచ్చి బాలికను నూజివీడు ఆస్పత్రికి అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు తగిన సాక్ష్యాధారాలతో నిందితుడిని అరెస్టుచేసి మంగళవారం రాత్రి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్టు విశ్వసనీయ సమాచారం. మరోవైపు దోషిని కఠినంగా శిక్షించాలని నూజివీడు ఐద్వా మహిళా సంఘం, ఏపీ రైతు సంఘం నాయకులు నూజివీడు ఆర్డీవో భవానీ శంకరికి మంగళవారం వినతి పత్రం అందించారు.

క్రైం కార్నర్

పాముకాటుకు యువకుడి మృతి

ఉండి ఆగస్టు 6: పాముకాటుతో అస్సాంకు చెందిన యువకుడు మృతి చెందాడు. మంగళవారం రాత్రి ఉండి పోలీసులు తెలిపిన వివరాలు ఇవి. ఉండి మండలం పాములపర్రుకు చెందిన నక్కా వెంకటప్పకు చెందిన చెరువుల మీద అస్సాంకు చెందిన యువకుడు చామ్లు బాసుమత్రి పనిచేస్తు న్నాడు. సోమవారం రాత్రి చెరువుల వద్ద కాపల ఉన్న అతడు పాముకాటుకు గురయ్యాడు. వైద్యం నిమిత్తం భీమవరంలోని ఆస్పత్రికి తరలించారు. వైద్యం పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ యెషయా తెలిపారు.

కిటికీ మీదపడి బాలిక మృతి

జీలుగుమిల్లి, ఆగస్టు 6 : చర్చి నిర్మాణంలో ప్రమాద వశాత్తు కిటికీ మీద పడి బాలిక మృతి చెందిన ఘటన లక్ష్మీపురంలో జరిగింది. గ్రామానికి చెందిన రేపాకుల కనకారావు, నాగలక్ష్మీ దంపతుల మూడేళ్ల కుమార్తె గ్రామంలో చర్చి నిర్మాణ పనులు జరుగుతుండగా మంగళవారం అక్కడ వెళ్లింది. ప్రమాదవశాత్తు గోడకు ఉంచిన సిమెంట్ కిటికీ(పూర్తి నిర్మాణం కాని) మీద పడింది. తలకు తీవ్ర గాయమైంది. దీంతో జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో విజయవాడ తీసుకెళ్లగా పరిస్థితి విషమించి బాలిక(3)మృతి చెందింది. బాలిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

అట్రాసిటీ కేసులో తొమ్మిది మంది అరెస్టు

పాలకోడేరు, ఆగస్టు 6 :పాతకక్షల నేపథ్యంలో కొట్టి, గాయపరిచి, అవహేళన చేసిన తొమ్మిది మంది పై బాధితుడు కంకిపాటి అభి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి మంగళవారం డీఎస్పీ జయసూర్య ఆధ్వర్యంలో వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు పాలకోడేరు ఏఎస్సై మోహనరావు తెలిపారు. ఈ నెల 4న పాలకోడేరుకు చెందిన కంకిపాటి అభిపై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గుండుబోయిన గణేష్, గుత్తుల సాయిపవన్, చందు, దుర్గాప్రసాద్, వాసు, ప్రభుకిరణ్, కృష్ణ, చంద్రం, సాయిరామ్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కోర్టుకు తరలించినట్లు ఏఎస్సై చెప్పారు.

మద్యం మత్తులో దాడి.. నలుగురిపై కేసు

అత్తిలి, ఆగస్టు 6 : మంచిలి కొత్త కాలనీలో నివసిస్తున్న చల్లా అయ్యప్ప అనే వ్యక్తిని మద్యం మత్తులో కొట్టారని ఆరోపణపై నలుగురిపై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఏఎస్‌ఐ ఎన్.వెంకట్రావు తెలిపారు. అయ్యప్ప ఇంటి ముందు కుక్క ఒకటి వచ్చి పాడుచేస్తుండగా దానిని అయ్యప్ప తిట్టాడు. అదే సమయంలో ఆ దారిన వెళుతున్న కౌరు వెంకట్, సహదేవుడు, రమణ, సత్తి అనే వారు తమను ఎందుకు తిడుతున్నావంటూ కొట్టారని ఇంటి కిటికీ అద్దాన్ని పగుల కొట్టారని, వెంకట్ కర్రతో కూడా కొట్టాడని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ప్రాణభయంతో ఇంట్లోకి వెళ్ళిపోగా అయ్యప్పను సోదరుడు గణపతి రక్షించి తణుకు ఆస్పత్రిలో చేర్చారన్నారు. ఆస్పత్రి నుంచి వచ్చి సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెంకట్రావు తెలిపారు.

అగ్నిప్రమాదంలో భర్త, భార్య, కుమార్తెకు తీవ్రగాయాలు

తాడేపల్లిగూడెం రూరల్, ఆగస్టు 6: తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారం టిడ్కో ఇళ్ల సముదాయంలో గ్యాస్ లీకేజి ఘటనలో కుటుంబంలో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. టిడ్కో ఇంట్లో నివాసముంటున్న తాపీ పని చేసే తాడేపల్లిగూడెంకు చెందిన బోడపాడు మురళి ఇంట్లో సోమవారం రాత్రి గ్యాస్ లీకవ్వడం గమనించని భార్య కుమారి ఉదయం లేచి లైటు వేసే ప్రయత్నం చేయగా వెంటనే స్పార్క్ వచ్చి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో గ్యాస్ సిలిండర్ పేలడంతో ప్రమాదం మరింత తీవ్రంగా మారింది. ఈ ఘటనలో మురళితో పాటు భార్య కుమారి, కుమార్తె నీలిమలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మురళి, కుమారి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఈ ప్రమాద తీవ్రతకు వేసిన తలుపులు పగిలిపోయాయి. రూరల్ సీఐ రమేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రి వద్ద చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తనయులు రాజేష్ పరామర్శించి వారికి భరోసా కల్పించారు.

మద్యం కోసం ఒకరిపై దాడి

ఏలూరు క్రైం, ఆగస్టు 6 : చాలిచాలని మద్యం ఇప్పించావంటూ ఒక వ్యక్తిపై మరో వ్యక్తి దాడిచేసి గాయపరిచాడు. ఏలూరు కొత్తపేటనకు చెందిన బత్రిపాడి మురళీకృష్ణ, ఏలూరు పాతబస్టాండ్ సమీపంలోని ఒక బార్ వద్ద అతని స్నేహితుడు భార్గవ్ తో కలిసి మద్యం తాగారు. ఆ మద్యాన్ని మురళీకృష్ణయే కొనుగోలు చేశారు. తాగిన మద్యం చాల లేదని ఇంకా ఇప్పించాలంటూ భార్గవ్ అడిగాడు. మురళీకృష్ణ తన వద్ద డబ్బులు లేవని చెప్పగా గొడవ పెట్టుకున్న భార్గవ్ వెంటనే బీరుసీసా తీసుకుని మురళీకృష్ణపై దాడి చేశాడు. దీంతో అతని తల పగిలింది. అతని వద్ద ఉన్న డబ్బులు కూడా తీసుకుని మద్యం కొనుగోలు చేసుకుని వెళ్ళిపోయాడని బాధితుడు చెప్తున్నా డు. గాయాలతో ఉన్న అతనిని బంధువులు ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకురాగా ఆస్పత్రి ఔట్‌పోస్టు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఎంబీబీఎస్ ఫైనల్ పరీక్షలు ప్రారంభం

ఏలూరు క్రైం, ఆగస్టు 6 : ఏలూరులో గతేడాది ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ మంగళవారం ప్రారంభమయ్యాయి. 2023 ఏప్రిల్ 26న ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇచ్చింది. ఎంబీబీఎస్ 150 సీట్లకు అనుమతి లభించడంతో గతేడాది సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏలూరులోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక భవనంలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించారు. 150 మంది విద్యార్థులు ఎంబీ బీఎస్ విద్యను అభ్యసిస్తున్నారు. మొదటి సంవత్సరంలో అనాటమి, ఫిజియా లజీ, బైయో కెమిస్ట్రీ సబ్జెక్టులపై తరగతులు నిర్వహించారు. ఒకొక్క సబ్జెకు రెండు పేపర్లు వంతున విద్యార్థులు ఫైనల్ ఎగ్జామ్ రాయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఈ పరీక్షలు మెడికల్ కళాశాలలోనే ప్రారంభమ య్యాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రోజు విడిచి రోజు ఈ నెల 16 వరకూ పరీక్షలు జరుగనున్నాయి. అనంతరం 19 నుంచి 24 వరకూ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించ నున్నారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ పరీక్షలను పరిశీలించారు.

క్యాంపస్ మార్పునకు 829 మంది దరఖాస్తు

నూజివీడు టౌన్, ఆగస్టు 6: రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు 829 మంది తమను వేరే క్యాంపస్‌కు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు ఆర్జీయుకేటీ అడ్మిషన్స్ కన్వీనర్ డాక్టర్ అమరేంద్ర కుమార్ తెలిపారు. మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత వివిధ క్యాంపస్‌లలో 753 సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోయాయని వాటికి ఈ నెల 9 నుంచి రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి క్యాంపస్ మార్పునకు అవకాశం ఇవ్వగా ఆర్కే వ్యాలీ నుంచి 45 మంది, ఒంగోలు నుంచి 451, శ్రీకాకుళం నుంచి 329 మంది, నూజివీడు నుంచి కేవలం నలుగురు విద్యార్థులు వేరే క్యాంపస్‌లకు తమను బదిలీ చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆదే సందర్భంలో మొదటి విడతలో కౌన్సెలింగ్‌కు హాజరు కాలేకపోయిన 37 మంది విద్యార్థులు తమకు మరోసారి కౌన్సెలింగ్‌కు అవకాశం ఇవ్వాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

'కుటుంబ కలహాలను సొసైటీకి ఆపాదిస్తున్నారు'

పెదవేగి, ఆగస్టు 6 : పెదవేగిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో నిధుల స్వాహా ఆరోపణలో వాస్తంలేదని సొసైటీ కార్యదర్శి ఆర్‌ఎస్వీ ప్రసాద్ వివరించారు. చనిపోయిన వ్యక్తి పేరుతో సొసైటీలో రుణం తీసుకుని, నిధులను స్వాహా చేశారంటూ మృతుని కుమారుడు తిప్పాభట్ల సత్యనారాయణ ఏలూరు కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో సోమవారం ఫిర్యాదు చేసిన విషయం విదితమే. దీనిపై సొసైటీ కార్యదర్శి మాట్లాడుతూ మృతిచెందిన తిప్పాభట్ల శ్రీరామచంద్ర మూర్తి(పెద్దరాముడు), గతంలో సొసైటీ కార్యదర్శిగా పని చేసిన తిప్పాభట్ల శ్రీరామచంద్రమూర్తి(చిన్నరాముడు)కు మధ్య కుటుంబపరమైన వివాదాలు ఉన్నాయన్నారు. పెద్దరాముడు 2010లో రూ.25 వేలు పంట రుణం తీసుకున్నారని, అతను 2020 ఫిబ్రవరిలో మృతి చెందారని చెప్పారు. మృతుని కుమారుడు సత్యనారాయణ తన తండ్రి పేరుతో ఉన్న ఆస్తి పత్రాలను తన పేరున మార్చుకుంటానని, అంతవరకు సొసైటీలో నడుస్తున్న పంట రుణాన్ని కొనసాగించాలని సొసైటీ కార్యదర్శి, మృతునికి అన్నవరుస అయ్యే చిన్నరాముడుతో చెప్పాడని, దీంతో సోదరుని కుమారుని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చిన్నరాముడు పంట రుణాన్ని తిరిగి రెన్యువల్ చేశారని ప్రసాద్ వివరించారు. ఈలోగా ఇంటి స్థలం విషయంలో సత్యనారాయణకు చిన్నరామునికి మధ్య వివాదం నెలకొనడంతో దానిని సొసైటీకి ఆపాదిస్తూ సొసైటీ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో మృతుని కుమారుడు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయంలో సొసైటీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

నీటి పారుదల వ్యవస్థను ప్రక్షాళన చేయాలి



జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డీఆర్‌వో ఉదయ్ భాస్కర్‌కి వినతిపత్రం అందజేస్తున్న గంగరాజు, బాబ్జి

భీమవరం రూరల్, ఆగస్టు 6 : ధాన్యం బకాయిలను విడుదల చేసి, నీటి పారుదల వ్యవస్థను ప్రక్షాళన చేయకపోతే రైతాంగానికి మనుగడ లేదని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట గంగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్ని జిల్లాల కలెక్టరేట్లలో రైతుల సమస్యలపై మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. భీమవరంలో పశ్చిమ గోదావరి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డీఆర్‌వో పి.ఉదయ్ భాస్కర్‌కి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షులు దాసరి బాబ్జి బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ధాన్యం బకాయిలు పూర్తిస్థాయిలో బకాయిలు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా జిల్లా వ్యాప్తంగా సాగు, మురుగునీటి పారుదల వ్యవస్థ రైతును సర్వ నాశనం చేసిందన్నారు. కనీసం తూడు, గుర్రపు డెక్క, కిక్కిస తొలగించలేదని గంగరాజు మండిపడ్డారు. కాలువలు, గేట్లు, లాకులు, సైపన్లు మరమ్మతులు కూడా చేపట్టలేదన్నారు. ఇరిగేషన్ సొసైటీలను పునరుద్ధరించి ప్రతి కాలువను ఆధునికీరించాలని, ఆక్వా, కొబ్బరి రైతులను ఆదుకోవాలని భారతీయ కిసాన్ మోర్చా తరుపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు కొల్లి వెంకట్రావు, తిరుమాని వెంకటేశ్వరరావు, ప్రభుత్వ కార్యదర్శి పులపర్తి నాగరాజు, అడ్డగర్ల గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

డెంగీతో గిరిజనుడి మృతి

చింతలపూడి, ఆగస్టు 6: నాగిరెడ్డిగూడెంకు చెందిన పుచ్చా సీతారాముడు (35) అనే గిరిజనుడు జ్వరంతో మంగళవారం రాత్రి చనిపోయాడు. పది రోజులుగా జ్వరంతో బాధపడుతున్న అతడిని వారం రోజుల క్రితం గుంటూరు ఆస్పత్రికి చికిత్స కోసం తీసుకువెళ్ళారు. అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందాడు. అయితే డెంగీ జ్వరం వల్ల మృతి చెందాడని గ్రామస్తులు చెబుతున్నారు. మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. నాగిరెడ్డిగూడెంలో సీతారాముడు డెంగీతో మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న ఏలూరు ఎంపీ పుట్టామహేష్‌కుమార్ స్పందించారు. గ్రామంలో పారిశుద్ధ్యం లోపించిందని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమం గా లేకపోవడం, దోమలు వ్యాపించి జ్వరాలు బారిన పడుతున్నారని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని ఆదేశించారు.

సాధారణ స్థితిలో ఇన్‌ఫ్లూయెంజా కేసులు

ఆకివీడు రూరల్ ఆగస్టు 6 : ఆకివీడు మండలంలోని ఇన్‌ఫ్లూయెంజా కేసులన్నీ సాధారణ స్థితిలో ఉన్నాయని జిల్లా ఉపా వైద్య ఆరోగ్యశాఖాధికారి వి.ప్రసాద్ తెలిపారు. ఆయన మంగళవారం అజ్జమూరు, కోళ్లపర్రు, ఆకివీడు గ్రామాలలో అనుమానిత లక్షణాలు కలిగిన వారిని పరిశీలించారు. వారికి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని తెలిపారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ వైద్యులు రమేష్, వెంకటరాజు, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బైకులు ఢీ : ఒకరికి గాయాలు

అత్తిలి, ఆగస్టు 6 : స్థానిక మట్టపర్తి గరువు వద్ద వేగంగా బైకు నడుపుతూ అత్తిలికి చెందిన చిటిరి హరిబాబు నడుపుతున్న బైకును ఢీ కొట్టడంతో బైక్ వెనుక ఉన్న చిటిరి శ్రీనివాస్ (55) గాయపడ్డాడు. శ్రీనివాస్ కుమారుడు హరిబాబుతో కలిసి అత్తిలి గాంధీనగర్ నుంచి పొలం వెళుతుండగా పల్సర్ బైక్ ఢీ కొట్టడంతో గాయపడ్డాడు. అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. హరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ యల్లారావు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

చిట్టీల పేరుతో ఘరానా మోసం

- రూ.4 కోట్లకు టోకరా
- లబోదిబోమంటున్న బాధితులు



ఆందోళన చేస్తున్న బాధితులు

మొగల్తూరు, ఆగస్టు 6 : కేపీపాలెం సౌత్ గ్రామంలోని చిట్టీల పేరుతో ఒక వ్యక్తి మోసం చేసి పరారైనట్టు బాధితులు ఆందోళన చేస్తున్నారు. 9గ్రామానికి చెందిన సుంకర శ్రీనివాసరావు అనే దివ్యాంగుడు చిట్టీలు వ్యాపారం అనధికారకంగా 2012 సంవత్సరం నుంచి నిర్వహిస్తున్నాడు. చిటీలు వేసి డబ్బులు సక్రమంగా సరిపెడుతుండడంతో అతనిని నమ్మి వందలాది మంది చిట్టీలు వేసినట్టు బాధితులు తెలిపారు. తీరంలోని కేపీపాలెం, తూర్పుతాళ్ళు, మొగల్తూరు, రామన్నపాలెం, పీఎం లంక వంటి గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి పలువురు శ్రీనివాసరావు వద్ద చిట్టీలు వేశారు. అయితే చిట్టీలు పూర్తి అయినా కొందరికి డబ్బులు చెల్లించకపోవడం, పాడుకున్నవారికి సుమారు రూ. నాలుగు కోట్ల వరకూ చెల్లించకపోవడంతో బాధితులు రోడ్డున పడ్డారు. బాధితులు ఇంటి చుట్టూ తిరుగుతుండటంతో మూడు రోజుల క్రితం శ్రీనివాసరావు ఇంటి నుంచి ఉడాయించినట్టు తెలిసింది. శ్రీనివాసరావు అదృశ్యంపై పోలీసులకు అతని భార్య ఫిర్యాదు చేసిందని సెల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా ఏలూరు సమీపంలో ఉన్న శ్రీనివాసరావు ఫిర్యాదు విషయం తెలుసుకుని గ్రామ పెద్దలకు వివరణ ఇచ్చేందుకు వచ్చినట్టు తెలిసింది. తాను కొంత మందికి డబ్బులు ఇవ్వాల్సి ఉందని మరికొందరి నుంచి డబ్బు వసూలు కావల్సి ఉందని సర్పంచ్ సమక్షంలో మాట్లాడతానని శ్రీనివాసరావు చెప్పడంతో సుమారు 100 మంది బాధితులు మంగళవారం సర్పంచ్ ఇంటి వద్దకు వచ్చి రావాల్సిన డబ్బుల వివరాలు తెలిపారు. సుమారు రూ. నాలుగు కోట్లకు పైబడి డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని స్థానికులు అంచనా వేశారు ప్రభుత్వం స్పందించి మోసపోయిన తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.


బోడిగూడెం ప్రభుత్వ పాఠశాల సమీపంలో రహదారిపై గొయ్యి

గోతుల రహదారి

రహదారిపై భారీ గోతులు. వర్షం పడితే చెరువును తలపిస్తాయి. ఆ గోతుల్లో పడి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పాఠశాలకు సైకిల్‌పై వెళ్లే విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. బోడిగూడెం ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలుపడి చెరువుల్లా మారాయి. విద్యార్థులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సైకిళ్లపై వెళ్లే విద్యార్థులతో పాటు నడిచి వెళ్లేవారు సైతం ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదని సీపీఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఈ రహదారిలో ఉన్న గోతులు పూడ్చాలని కోరుతున్నారు. - కొయ్యలగూడెం

కాల్వలో దమ్ము ట్రాక్టర్

దమ్ము ట్రాక్టర్ వరి చేలో దమ్ము చేయడం లేదు.. కాల్వ, చెరువులో చిక్కుకు పోలేదు.. కృష్ణా కాల్వలో పెదపాడు మండల పరిధిలో తూడు, గుర్రపు డెక్క దట్టంగా పేరుకుపోయింది. తూడు తొలగించడానికి ఇలా ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్నారు. సాగునీరందడం లేదని రైతులు ఎమ్మెల్యే చింతమనేని దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన అధికారులతో మాట్లాడారు. గుర్రపుడెక్క, తూడు తొలగింపు చర్యలు చేపట్టారు. రెండు రోజులుగా ట్రాక్టర్‌తో తూడు దున్నుతున్నారు. పనులను వ్యవసాయాధికారులతో పాటు స్థానిక నాయకులు పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజుల్లో తూడు మొత్తం తొలగించి కాల్వలో నీరు విడుదల చేస్తామని అధికారులు చెబుతున్నారు. - పెదపాడు


తోటగూడెం వద్ద కృష్ణా కాలువలో గుర్రపుడెక్క తొలగింపు పనులు

పాఠశాలల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు : డీఈవో

ఏలూరు అర్బన్, ఆగస్టు 6: చదువులో వెనుకబడిన విద్యార్థులకు అదనంగా బోధించేందుకు ఉద్దేశించిన రెమిడియల్ టీచింగ్, లెర్నింగ్ అవుట్‌కం విధానాల అమలు పరిశీలకు పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ఈ నెల 15 తర్వాత ఆకస్మిక తనిఖీలకు వస్తారని డీఈవో అబ్రహం తెలిపారు. హైస్కూల్ హెచ్‌ఎంలతో ఏలూరులోని సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూలులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ హైస్కూలులో 6నుంచి 9వ తరగతి వరకు వెనుకబడిన వారిని గుర్తించాలని, ఈ జాబితాలు సబ్జెక్టు టీచర్లవద్ద, హెచ్‌ఎంవద్ద తప్పనిసరిగా ఉండాల్సిందేనన్నారు. సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు రెమిడియల్ క్లాసును నిర్వహించాలని ఆదేశించారు. అయితే ఈ క్లాసులు ఐచ్ఛికమేనని స్పష్టం చేశారు. ఈ నెల 15 నుంచి పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఒక గంటచొప్పున అదనంగా ప్రత్యేక తరగతులు అన్ని సబ్జెక్టుల్లో నిర్వహించాల్సిందేనన్నారు. ఈ నెల 8న ఎస్‌ఎంసీల ఎన్నికలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్వహించాలన్నారు. జిల్లాలో సీబీఎస్‌ఈ విద్యావిధానాన్ని అమలుచేస్తోన్న 34 పాఠశాలల్లో పదో తరగతి బాలబాలికలకు ఈ నెల 17నుంచి ఫార్మేటివ్ అసెస్‌మెంట్(ఎఫ్‌ఏ-1) పరీక్షలను మల్టీపుల్ చాయిస్ పద్ధతిలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. సమగ్రశిక్ష సీఎంవో రవీంద్ర, ఏఎంవో రామారావు, డీసీఈబీ కార్యదర్శి సర్వేశ్వరరావు, డీవైఈవో, ఎంఈవోలు, డీఈవో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్లు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

టీచర్ల పని సర్దుబాటు వద్దు : పీఆర్టీయూ

ఏలూరు అర్బన్, ఆగస్టు 6: ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్‌మెంట్‌ను జీవో 117 ఉత్తర్వుల ప్రకారం కాకుండా నూతన నిబంధనలు రూపొందించినతర్వాతే చేపట్టాలని పీఆర్టీయూ జిల్లానాయకులు డీఈవో అబ్రహంకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేసారు. ఉపాధ్యాయ, విద్యార్థుల సంఖ్య నిష్పత్తిని సవరించిన అనంతరమే నిర్వహించాలని కోరారు. ఈలోపు టీచర్ల కొరతవున్న పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాలని జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అభ్యర్థించారు.

విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి



సదస్సులో మాట్లాడుతున్న రత్న ప్రసాద్

ఏలూరు క్రైం, ఆగస్టు 6: కళాశాల విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్న ప్రసాద్ అన్నారు. ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిషేధం, మాదక ద్రవ్యాల నిరోధం చట్టాలు, హెల్మెట్ ధారణపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టం తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయం అందిస్తుందన్నారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రిన్సిపాల్ గుత్తా గిరిబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.రాంబాబు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్ విజయ్‌కుమార్, ప్యానల్ లాయర్ కూనా కృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కులకు భంగం కలగకూడదు

ఏలూరు క్రైం, ఆగస్టు 6: బాలల హక్కులకు భంగం కలుగకుండా వారికి క్రమ శిక్షణ, విద్యా బుద్ధులు నేర్పించాలని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి సూర్య చక్రవేణి అన్నారు. శనివారపుపేట మేయర్ చిల్డ్రన్స్ హోమ్‌ను చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్ నోడల్ ఆఫీసర్ దుర్గాప్రసాద్‌తో కలసి మంగళవారం తనిఖీ చేశారు. అక్కడ బాలలకు ఉన్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీచేసి ఫిర్యాదుల బాక్సును ఒకటి ఏర్పాటు చేశారు. హోమ్‌లో 45 మంది ఆశ్రయం పొందుతున్నారు. కేర్ ఆఫీసర్ శ్రీకాంత్, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారుల వద్ద పత్రాలు కచ్చితంగా ఉండాలి

ఏలూరు క్రైం, ఆగస్టు 6: వాహనదారుల వద్ద కచ్చితంగా వాహనాల రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సు, బీమా, వాహన పత్రాలు ఉండాలని డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్ అన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లలో మంగళవారం రాత్రి వాహనాల తనిఖీలు చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్సులేని వారికి జరిమానా విధించారు. వాహనాల నెంబర్ ప్లేట్లపై రాతలు, గుర్తులు ఉంటే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. పలువురు యువతులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా స్కూటర్లను నడపడంతో వెంటనే వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి అనర్థాలను వివరించారు. డీఎస్పీతో పాటు టూటౌన్ సీఐ ఎన్ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు రూ.29 వేల జరిమానా

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 5: స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద డీఎస్పీ యు.రవిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారికి, త్రిబుల్ రైడింగ్ చేసే వారికి, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసే వారికి అవగాహన కల్పించారు. 29 మందికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు. ద్విచక్రవాహనాలు నడిపే వారు తప్పని సరిగా లైసెన్సులు కలిగిఉండాలని సూచించారు. సీఐ పి.రాజేష్, ఎస్సై జ్యోతిబసు ఉన్నారు.

జ్ఞానేశ్వరి వైద్య ఖర్చులకు రూ.8 లక్షల సాయం


పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు టూటౌన్, ఆగస్టు 6: కాలేయ సంబంధిత వ్యాధితో చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జ్ఞానేశ్వరి కుటుంబ సభ్యులకు కూటమి ప్రభుత్వం తరఫున రూ.8లక్షల సాయాన్ని ఎమ్మెల్యే బడేటి చంటి మంగళవారం అందజేశారు. బడేటి క్యాంపు కార్యాలయంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని జ్ఞానేశ్వరి కుటుంబ సభ్యులకు అందించారు. సచివాలయంలో ఆరోగ్య కార్యకర్త దుర్గ కుమార్తె ప్రాణాలు కాపాడేందుకు బడేటి చంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడి రూ.8లక్షలు మంజూరు చేయించారు. మంత్రి లోకేశ్ కూడా మరికొంత మొత్తం విడుదల చేస్తానని హామీ ఇచ్చారని చంటి తెలిపారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి


జేసీకి వినతిపత్రం ఇస్తున్న నేతలు

ఏలూరు రూరల్, ఆగస్టు 6: వర్షాలు, వరదతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కీర్తివెంకట రామ్‌ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ అధికారులు, మంత్రులు క్షేత్రస్థాయిలో పంటనష్టాన్ని అంచనావేసి రైతును ఆదుకునే దిశగా కృషిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కిశోర్ ఆధ్వర్యంలో మంగళవారం జేసీ పి.ధాత్రిరెడ్డిని కలసి వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారు. కోయిలగూడెం మండలం గూటాలలో మొక్కజొన్న రైతులు దళారుల చేతిలో నష్టపోయారని వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మేకల శ్రీకృష్ణదేవరాయులు, తలారి శేషగిరిరావు, దానభాస్కర్, మత్తిశ్రీనివాసశాస్త్రి, రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్, ఎస్పీలతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ

ఏలూరు సిటీ, ఆగస్టు 6: రాష్ట్ర సచివాలయంలో ఈ నెల 5న నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశం అనంతరం కలెక్టర్లు, ఎస్పీలతో కలసి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ డిన్నర్ చేశారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీల వద్దకు వెళ్లి జిల్లాలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీ కేపీఎస్.కిశోర్‌తో వారు మాట్లాడారు. కలెక్టర్ వెట్రిసెల్విని జిల్లాలో రైతాంగం సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు, పంటల రుణాల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశ్రామికాభివృద్ధికి జిల్లాలో ఉన్న అవకాశాలు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు, ఇసుక అక్రమ రవాణా, డ్రగ్స్, గంజాయిపై ఎస్పీ కిశోర్‌ను సీఎం ఆరా తీశారు. అనంతరం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కల్యాణ్‌ను కలెక్టర్, ఎస్పీ కలిసి పలు అంశాలపై చర్చించారు.


కె.కన్నాపురం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్


రౌతుగూడెంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు

అక్రమార్కులను వదలం : చింతమనేని

పెదవేగి, ఆగస్టు 6: ప్రజల సొమ్ము మింగేసిన అక్రమార్కులను వదలబోమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. మీ కోసం - మీ చింతమనేని కార్యక్రమంలో భాగంగా కె.కన్నాపురం, తాళ్ళగోకరం, కొప్పులవారిగూడెం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలన చీకటి రోజులను తలపించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ప్రజలకు అంతా సంక్షేమమే అందుతుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలను అందిస్తామని ప్రభాకర్ వివరించారు. కె.కన్నాపురం, తాళ్ళగోకవరం సర్పంచ్‌లు ఈడ్పుగంటి రమేష్‌బాబు, నెక్కలపూడి రాజారత్నం, నెక్కలపూడి రామచంద్రరావు, బొప్పన సుధాకర్, తాతా సత్యనారాయణ, మాదు రవికుమార్, కొనకళ్ళ శివమణి, ఈడ్పుగంటి అనిల్, నాగరాజు, నెక్కలపూడి సురేష్‌బాబు, ఆలూరి హరికృష్ణ, మునునూరి ప్రసాద్, రమేష్, ఉండవల్లి వెంకటరావు, అధికారులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేస్తున్నాం : చిర్రి బాలరాజు

జీలుగుమిల్లి: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. గత ఐదేళ్లపాలనలో అభివృద్ధి లేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజా సమస్యల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. పీఎజీఎస్‌వై నిధులు రూ.5.30 కోట్లతో రౌతుగూడెం నుంచి స్వర్ణవారిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధికి రోడ్ల నిర్మాణం విషయమై సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారన్నారు. జీలుగుమిల్లి అభయాంజనేయస్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి ఎమ్మెల్యే మొక్కు చెల్లించారు. గడ్డమణుగు రవికుమార్, కరాటం సాయి, పసుపులేటి రాము, సర్పంచ్ సరియం రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

లింగపాలెం, ఆగస్టు 6: ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని జిల్లా మలేరియా అధికారి ప్రసాద్ అన్నారు. బాదరాల గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించి ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులు ఉన్న ప్రాంతాల్లో దోమలమందు స్ప్రే చేయాలన్నారు. ఆయనతో పాటు చింతలపూడి సబ్‌యూనిట్ ఆఫీసర్ ఎన్.ప్రసాద్, గ్రామసర్పంచ్ శ్రీనివాసరావు, రమేష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రేణుక, పద్మ, పలువురు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైరల్ జ్వరాలపై అవగాహన కల్పించాలి

ఏలూరు అర్బన్, ఆగస్టు 6: వర్షాలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం వున్నందున ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు సూచించారు. పవర్‌పేట, తంగెళ్ళమూడి, ఆముదాల అప్పలస్వామి కాలనీలలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలతో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగీ, టైఫాయిడ్, అతిసార వంటి అంటువ్యాధులను అశ్రద్ధచేస్తే ప్రాణాపాయమన్నారు. తాజా ఆహార పదార్థాలు, కాచి చల్లార్చిన నీరు వినియోగించాలన్నారు. అర్బన్ పీహెచ్‌సీ డాక్టర్ గౌతమ్, సిబ్బంది ఝాన్సీ, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలి

ద్వారకాతిరుమల, ఆగస్టు 6: జిల్లాలో మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలకు రైతులు బలి అవుతున్నారని, రైతులకు ఎటువంటి అగ్రిమెంట్లు వారు ఇవ్వకపోవడం వల్ల ఇలా నష్టపోతున్నారని ఏపీ రైతు సంఘ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యూటీఎఫ్ భవనంలో మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలపై మంగళవారం ఆయన జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావుతో కలసి మాట్లాడారు. మొక్కజొన్న కంపెనీల మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదన్నారు. దీంతో కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. సీహెచ్ పోతేపల్లి, ఈస్టు యడవల్లి గ్రామాల్లో 130 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు నకిలీ విత్తనాలు ఇవ్వడం వల్ల దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు.

గ్రామీణ అభ్యర్థులకు కంప్యూటర్, టాలీపై శిక్షణ

పెదపాడు, ఆగస్టు 6: గ్రామీణ మహిళలు, పురుషులకు కంప్యూటర్, టాలీలో ఉచిత శిక్షణకు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ అధికారులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన 19 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల 10వ తరగతి ఆపై విద్యార్హత గల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు. శిక్షణ ఈనెల 19 నుంచి ప్రారంభమవుతుందని, అర్హత గలవారు వెలుగు ఆఫీసు (సత్రం పాడు) పక్కన గల శిక్షణ కేంద్రం వద్ద లేదా ఫోన్ నెంబరు 9948565256, 9533079471, 9014040780 నెంబరులో సంప్రదించాలని కోరారు.

మద్ది ఆంజనేయుడికి విశేష పూజలు

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 5: మండలంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి మంగళవారం వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. రూ.ఒక లక్షా ఇరవై నాలుగువేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులకు అన్నసమారాధన చేశామన్నారు.

కులరహిత సమాజం నిర్మించాలి

ఏలూరు రూరల్, ఆగస్టు 6: కారెంచేడు, చుండూరు అమరుల పోరాట స్ఫూర్తితో కులరహిత సమాజం నిర్మించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంబూరి శ్రీమన్నారాయణ పిలుపునిచ్చారు. కారెంచేడు, చుండూరు అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఐఎఫ్‌టీయూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితం మానవసభ్యసమాజం తలదించుకునే విధంగా మారణ హోమం జరిగిందన్నారు. కేవీ.రమణ, సీఎస్ రామ్మోహన్, కేవీ.రత్నం మాట్లాడారు. భూమిలేని దళితులకు మూడు ఎకరాలు ఇవ్వాలని, 300 యూనిట్లు విద్యుత్ వరకు ఉచితంగా ఇవ్వాలని కోరారు. ఎస్.మహర్షి, వై.శ్రీనివాసరావు, నాని, క్రాంతి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దళితుల ఆత్మ గౌరవ పోరాటాలను ప్రోత్సహించాలి

జంగారెడ్డిగూడెం, ఆగస్టు 6: దళితుల ఆత్మ గౌరవ పోరాటాలను ప్రోత్సహించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కెవి.రమణ పిలుపునిచ్చారు. చుండూరులో దళితులపై దాడి జరిగి 32 ఏళ్లు అయిన సందర్భంగా మంగళవారం పట్టణంలో మద్దిపాటి పోలయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. కారంచేడు, చుండూరు తళిత మృతవీరులకు నివాళులర్పించారు. కేవీ.రమణ మాట్లాడుతూ దళితులపై దాడులను ఖండిస్తూ కుల వివక్షకు వ్యతిరేకంగా దళిత చైతన్య ప్రచార సభలను నిర్వహించాలన్నారు. డి.భగీరథ, పులపాకుల సుబ్బారావు, పింగళి కృష్ణ, మద్దిపాటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి చర్యలు

బుట్టాయగూడెం, ఆగస్టు 6: ఐటీడీఏ గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఉపాధ్యాయులకు ఆశ్రమ పాఠశాలలో అప్‌గ్రేడ్ అయిన 10 తెలుగు, హిందీ, పీడీ పోస్టులను పదోన్నతులు, కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తామని గిరిజన సంక్షేమ శాఖ డీడీ పీవీఎస్.నాయుడు తెలిపారు. ఐటీడీఏ పరిధిలో ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశామని అనంతరం కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



ఏలూరు డీఎస్పీని కలసిన తపనా చౌదరి



ఏలూరు రూరల్, ఆగస్టు 6: ఏలూరు డీఎస్పీగా మంగళవారం బాధ్యతలు స్వీకరించిన డి.శ్రావణ్‌కుమార్‌ను బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. చౌదరి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేయాలని మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

11న విశ్రాంత వీఆర్వోల సమావేశం

ఏలూరు కార్పొరేషన్, ఆగస్టు 6: ఏపీ రిటైర్డ్ వీఆర్వోల సంక్షేమ సంఘం సమావేశాన్ని ఈనెల 11న విజయవాడలో నిర్వహిస్తున్నట్టు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డీవీ.సుబ్బారావు మంగళవారం తెలిపారు. నూతన కార్యదర్శిని ఎన్నుకుంటామని, పలు సమస్యలపై చర్చలు జరిపి తీర్మానాలు చేస్తామని, అన్ని జిల్లాల సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

ఏలూరులో నిర్వహించిన ర్యాలీలో ఆర్డీవో ఖాజావలి, కొయ్యలగూడెంలో అవగాహన సదస్సు, బుట్టాయగూడెంలో వెల్ బేబీ షో

తల్లిపాలతో వ్యాధి నిరోధక శక్తి

ఏలూరు రూరల్, ఆగస్టు 6: తల్లి పాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆర్డీవో ఎస్‌కె ఖాజావలీ అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై మంగళవారం కలెక్టరేట్ నుంచి ఫైర్‌స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలో తల్లి ముర్రుపాలు ఎంతో ముఖ్యమన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్ పీడీ పద్మావతి మాట్లాడుతూ రేపటితరం వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు తల్లిపాలు ఎంతో ముఖ్యమైనవి అన్నారు. డీపీవో తూతిక శ్రీనివాసవిశ్వనాథ్, సీడీపీవోలు విజయలక్ష్మి, రాజశేఖర్, మల్లిక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎమ్‌లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

● ఏలూరు క్రైం: బిడ్డ జన్మించిన గంటలోపు తల్లి ఇచ్చేపాలే ఎంతో శ్రేష్ఠమని ప్రభుత్వాసుపత్రి సివిల్ సర్జన్ స్పెషలిస్టు, గైనకాలజిస్టు డాక్టర్ లిటోర్నదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆసుపత్రిలో డైటీషియన్లు పి.కృష్ణపావని, పి.సౌజన్య, నర్సింగ్ విద్యార్థులు ఆసుపత్రిలోని బాలింతలు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా డాక్టర్ లిటోర్నదేవి పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. శుభ్రత పాటించాలని సూచించారు.

● జీలుగుమిల్లి: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా జీలుగుమిల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరు నెలల పాటు తల్లి పాలే బిడ్డకు ఇవ్వాలన్నారు. సూపర్‌వైజరు మహదేవమ్మ ఏఎన్‌ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

● కొయ్యలగూడెం: పిల్లలకు తల్లిపాలే శ్రేష్ఠమని ఐసీడీఎస్ పీవో స్వర్ణ కుమారి అన్నారు. బోడిగూడెం, బయ్యన్నగూడెం గ్రామాల్లో తల్లి పాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లులంతా పిల్లలకు మంచి పోషకాలున్న ఆహారాన్ని తినిపించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నయోమీరాని, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

● ఉంగుటూరు: కైకరం అంగన్వాడీ సెంటర్ల పరిధిలో తల్లి పాల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల విలువ, పోషకాలు వివరించారు.

● భీమడోలు: మండలంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పూళ్ళ సెక్టార్ పరిధిలోని అంబర్‌పేట, వడ్డపట్ల గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గుండుగొలనులో ఐసీడీఎస్ పీవో విజయలక్ష్మి పాల్గొన్నారు. తల్లిపాలు ఆరు నెలలు పిల్లలకు ఇవ్వాలని, అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. సూపర్‌వైజర్ ఎం.కవిత, తదితరులు పాల్గొన్నారు.

● పెదవేగి: బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ పెదవేగి సెక్టారు సూపర్‌వైజర్ సీహెచ్.పార్వతి అన్నారు. కొప్పులవారిగూడెంలో గర్భవతులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిడ్డకు పాలిచ్చే తల్లికికూడా ఆరోగ్యం బాగుంటుందని చెప్పారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం.ప్రియాంక, ఎంఎల్‌హెచ్‌పీ సంపత్, ఏఎన్‌ఎం డి.పుష్పలత, అంగన్‌వాడీ కార్యకర్తలు జయప్రద, బుజ్జి, ప్రభావతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

● బుట్టాయగూడెం: పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించడం ఎంతగానో శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.ఝాన్సీ అన్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన జరిపించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకురాలు వెలుగు సిబ్బంది అంగనవాడీ కార్యకర్తలు పిల్లల తల్లులు పాల్గొన్నారు.


ఇండోర్ స్టేడియం సమీపంలో రోడ్డుపై గోతుల్లో వర్షపు నీరు

వర్షానికి రోడ్లపై నిలిచిన నీరు

ఏలూరు టూటౌన్, ఆగస్టు 6: నగరంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు నిలిచిపోయింది. రోడ్లపై గుంతలో నీరు చేరడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అమీనాపేట ఎస్సీ, బీసీ, సంక్షేమ హాస్టల్ మార్గం అధ్వానంగా తయారైంది. హాస్టల్ చుట్టుపక్కల నీరు నిలిచిపోవడంతో దోమలు ఎక్కువై హాస్టల్ విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారు. అమీనపేట విద్యుత్ కార్యాలయం రోడ్డు మునిగిపోయాయి. ఆదివారపుపేట పశువుల ఆసుపత్రి రోడ్డు గుంతలలో నీరు నిలిచిపోయింది.

ఉత్సాహంగా హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ఏలూరు రూరల్, ఆగస్టు 6: ఆజాదీ కా అమృత్‌మహోత్సవంలో భాగంగా పురావస్తుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం అగ్రహారం, రామకోటి నుంచి విద్యార్థులతో మంగళవారం హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పురావస్తుశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తిమ్మరాజు మాట్లాడారు. స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. జాతీయ జెండాలను చేతపట్టుకుని దేశంకోసం ప్రాణాలు అర్పించిన సమరయోధులను, సైనికులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్యవతి, లీలాసుబ్రహ్మణ్యం, సిబ్బంది, తంగెళ్ళమూడి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

ఉంగుటూరు, ఆగస్టు 6: మండలంలో ఈ నెల 15న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు వంజరపు దుర్గారావు అధ్యక్షతన మంగళవారం సమావేశంలో మాలతీరాణి మాట్లాడారు. స్వతంత్రం కోసం పోరాడిన వారి విగ్రహాలు శుభ్రం చేయాలని పార్టీ సభ్యత్వాల విషయంలో ప్రతి కార్యకర్త పాల్గొనాలన్నారు. కాకిలేటి వెంకటేశ్వరరావు, నమ్మారావు, బాలాజి, నగరపాటి సత్యనారాయణ, పరిమి సత్యనారాయణ, గుణ సుందరి, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

● భీమడోలు: హర్‌ఘర్ త్రిరంగా యాత్ర నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిషోర్ సూచించారు. భీమడోలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శరణాల మాలతీరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, శోభారాణి, ప్రవీణ్‌కుమార్ పటేల్, వెజ్జుధర్మారావు పాల్గొన్నారు.

కార్పొరేట్ల నుంచి రైతులను కాపాడాలి

ఏలూరు కార్పొరేషన్, ఆగస్టు 6: కార్పొరేట్ కంపెనీల నుంచి రైతులను, వ్యవసాయాన్ని కాపాడాలని కోరుతూ ఈనెల 9న క్విట్ ఇండియా డే సందర్భంగా నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘాల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు కె.శ్రీనివాస్, డేగా ప్రభాకర్, బండి వెంకటేశ్వరరావు కోరారు. అన్నేభవనం వద్ద మంగళవారం జరిగిన సమావేశంలో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించారు. నాయకులు లక్ష్మణరావు, రాజనాల రామ్మోహన్‌రావు, బద్దా వెంకట్రావు, బి.సోమయ్య, వి.సాయిబాబా, రెడ్డి శ్రీనివాసడాంగే, మన్నవ కృష్ణ చైతన్య, తలారి ప్రకాష్ పాల్గొన్నారు.

సామూహిక మంగళ గౌరీ వ్రతాలు

ఏలూరు కార్పొరేషన్, ఆగస్టు 6: సత్రంపాడు సౌభాగ్యలక్ష్మీదేవి, అంబికా దేవి ఆలయాల వద్ద మంగళవారం మహిళలు సామూహిక మంగళ గౌరీ వ్రతాలను నిర్వహించారు. అమ్మవారు ఆది లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు వూటుకూరి సాయిబాబా శర్మ, వారణాసి రాఘవేంద్రశర్మ భక్తులతో పూజలు చేయించారు. శ్రావణ మాస సందడితో ఆలయాలు కిటకిటలాడాయి.

సంక్షిప్త సమాచారం..

- **ఏలూరు కార్పొరేషన్ :** నూజివీడు మండలంలో చిన్నారిపై అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపీ మహిళా సమాఖ్య, ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
- టి.నర్సాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతిపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.
- **ఏలూరు రూరల్ :** మాదేపల్లి జడ్పీ హైస్కూల్‌కు పూర్వ విద్యార్థి చింతలపల్లి సాల్మన్‌రాజు, షారోను దంపతులు 20 కుర్చీలను మంగళవారం హెచ్‌ఎంకు అందజేశారు. ఏటా ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను కూడా అందచేస్తున్నారు..
- **బుట్టాయగూడెం :** ఐటీడీఏలో ఈ నెల 9న జరిగే అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చేస్తున్నట్లు పీవో జి.శ్రీనుకుమార్ తెలిపారు.
- **లింగపాలెం :** మరంగూడెంలో మహిళలకు అక్షరాస్యత, ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను టీడీపీ నాయకులు ప్రారంభించారు. గ్రామంలోని మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జాస్తి శ్రీనివాసరావు, రాయంకుల చక్రధర్‌రావు పాల్గొన్నారు.
- **ఉంగుటూరు :** తహసీల్దార్‌గా పొట్టూరి సతీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.
- నారాయణపురం డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయవాడలో జరుగుతున్న భౌతిక శాస్త్రానికి సంబంధించి రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ప్రిన్సిపాల్ టి.కె.విశ్వేశ్వరరావు, అధ్యాపకులు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.
- **ద్వారకాతిరుమల :** యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా 117 జీవో రద్దు చేసి 3,4,5, తరగతులను ఎలిమెంటరీ పాఠశాలలకు పంపేవిధంగా చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రామారావు, నేత నీలి శ్రీనివాస్ కోరారు.
- **చింతలపూడి :** సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు బత్తుల వెంకటేశ్వరరావు మృతి పార్టీ ప్రజాసంఘాలకు తీరనిలోటని, సీపీఐ సీనియర్ నాయకుడు ఎం.వసంతరావు కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు.
- **జంగారెడ్డిగూడెం :** శ్రీ మహాలక్ష్మి వృద్ధాశ్రమానికి కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామానికి చెందిన వేముల సాయి పుట్టిన రోజు సందర్భంగా వంద కేజీల బియ్యం,కూరగాయలు అందజేశారు.
- జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఉదయం 11 గంటలకు చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ జె.నరేంద్రకుమార్ తెలిపారు.
- **ఏలూరు క్రైం :** టి.నర్సాపురం మండలం బొర్రంపాలెం పరిధిలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి కృష్ణారావు పౌల్ట్రీ ఫామ్‌కు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించామని జిల్లా ట్రాన్స్‌కో ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి రూ.1,54,489 అపరాధ రుసుము, రూ.12 వేల జరిమానా విధించారు.

'మిగులు' ఎక్కువ 'కొరత' తక్కువ

'పని సర్దుబాటు' ప్రభావం సగం మంది టీచర్లపైనే ?!

స్కూల్ అసిస్టెంట్లుగా ఎస్జీటీల నియామకం

ఏలూరు అర్బన్, ఆగస్టు 6 : టీచర్ల వర్క్ అడ్జెస్టమెంట్ (పని సర్దుబాటు) ప్రభావం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో సుమారు సగం మందిపై మాత్రమే పడుతుందని ప్రాథమిక సంకేతాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరతను నివారించేందుకు వర్క్ అడ్జెస్టమెంట్‌ను ప్రభుత్వం చేపట్టిన విషయం విదితమే. ఆ మేరకు ఈ 4వ తేదీని ప్రామాణికంగా తీసుకుని పాఠశాలల్లో ఉపాధ్యాయుడు, విద్యార్థుల సంఖ్య నిష్పత్తిని లెక్కగట్టి మిగులు (సర్‌ప్లస్) టీచర్లను కొరతవున్న స్కూళ్ళకు సర్దుబాటు చేయడానికి నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇప్పటికే టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టం(టిస్) అప్‌డేట్ ప్రక్రియను ముగించగా, ఆ డేటాను డీడీవోలు కన్ఫర్మ్ చేసేపని మంగళవారం జరిగింది. ఇక పాఠశాలలవారీగా ప్రభుత్వం వద్ద వున్న యూడైస్ డేటాను అప్‌డేట్ చేసి సంబంధిత స్కూలులో ఖచ్చితంగా ఉన్న విద్యార్థుల సంఖ్యను తేల్చనున్నారు. ఇది ముగిసిన వెంటనే వర్క్ అడ్జెస్టమెంట్‌ను చేపడతారు. ఆ ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రస్తుతం సుమారు 1400 మంది ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు సర్‌ప్లస్‌గా ఉన్నట్టు ప్రాథమిక అంచనాగా ఉంది. తుది లెక్కల ప్రకారం ఈ సంఖ్యలో కొద్దిపాటి మార్పులు ఉండవచ్చు. వీరందరినీ కొరతవున్న పాఠశాలలకు వర్క్ అడ్జెస్టమెంట్ కింద సర్దుబాటు చేయడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 652కి మించి అన్ని కేడర్లలోనూ లేవు. అంటే దాదాపు సగం మందిని సర్దుబాటు చేయడానికి వీలు ఉండక పోవచ్చునని భావిస్తున్నారు. ఇక సెకండ్ మెథడాలజీ ప్రకారం ఎస్జీటీలనే స్కూల్ అసిస్టెంట్లుగా ఆయా సబ్జెక్టుల్లో వర్క్ అడ్జెస్టమెంట్ కింద సర్దుబాటు చేద్దామనుకున్నా దాదాపు సగం మంది వర్కింగ్ ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్‌లకు పని సర్దుబాటును వర్తింపజేయడం సాధ్యం కాక పోవచ్చునని తెలుస్తోంది. ఇలా సర్‌ప్లస్‌గా గుర్తించిన టీచర్లను ఆయా మండలాలవారీగా సర్దుబాటు చేయడానికి ప్రాధాన్యతా క్రమంలో తొలుత మండల పరిధి, ఆ తర్వాత సమీప మండలం, ఆ తదుపరి డివిజన్, జిల్లా పరిధిలో నియమించేందుకు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విధానాన్ని అనుసరించనున్నట్టు సమాచారం. ఈ నెల 15 తర్వాతే వర్క్ అడ్జెస్టమెంట్ ప్రక్రియ కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నారు. మొత్తంమీద ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం సర్‌ప్లస్‌గా గుర్తించే వర్కింగ్ ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లలో దాదాపు సగం మందిపై మాత్రమే ప్రభావం చూపుతుందని, మిగతావారంతా ఎక్కడివారక్కడే విధులు నిర్వర్తించాల్సిన పరిస్థితులు ఉంటాయని సమాచారం. అయితే దీనికి సంబంధించి ఇంతవరకు అధికారిక ప్రకటనలేవీ లేవు.



గోళ్ళా రమేష్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న చిన్న సత్యంబాబు

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా రమేష్

ముసునూరు, ఆగస్టు 6: ముసునూరు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా రమణక్కపేటకు చెందిన గోళ్ళా రమేష్ ఎన్నికయ్యారు. మంగళ వారం మండల ఆర్యవైశ్య సమావేశాన్ని రమణక్కపేటలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నాళ్ళా చిన్న సత్యంబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా గోళ్ళా రమేష్, ప్రధాన కార్యదర్శిగా గోళ్ళా గురునాథం, కోశాధికారిగా వంకదారు విఘ్నేశ్వరరావుతోపాటు మరికొంత మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రమేష్‌కు చిన్నసత్యంబాబు నియామక పత్రాన్ని అందజేశారు. నూతన కమిటీకి ఆర్యవైశ్యులు అభినందలు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం శ్రావణ కమిటీ ఛైర్మెన్ పులిపాటి పూర్ణచంద్రరావు, మాజీ అధ్యక్షులు చిట్లూరి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య ప్రముఖులు గోళ్ళా ఆంజనేయులు, గోళ్ళా మంగళాద్రి, చిట్లూరి భాస్కరరావు, వంకదారు సూర్యనారాయణ మూర్తి, చిట్లూరి వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలింత మృతి

పీహెచ్‌సీ వద్ద కుటుంబీకుల ధర్నా

తమ లోపం లేదంటున్న వైద్యాధికారిణి

విచారణ చేస్తాం : ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ



అలివేలు మంగ (ఫైల్)

టి.నరసాపురం, ఆగస్టు 6 : వైద్యుల నిర్లక్ష్యం కారణంగా సరైన సమయంలో సరియైన వైద్యం అందక బాలింత వగ్గెల అలివేలు మంగ(23) మృతి చెందింది. ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహించిన కుటుంబీకులు ప్రభుత్వాస్పత్రి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకుని ధర్నా చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆందోళనకారులతో, వైద్యులతో చర్చించారు. మృతురాలి భర్త రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటన పై కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అల్లూరి సీతారామరాజు మెట్ట గ్రామానికి చెందిన వగ్గెల అలివేలు మంగ(23)కు గత జూలై 27న జంగారెడ్డిగూడెం ఏరియా ఆస్పత్రిలో సిజేరియన్ ఆపరేషన్ జరిగి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ నెల 5వ తేదీన ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. అదే రోజు తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆమె అనారోగ్య పరిస్థితుల కారణంగా టి.నరసాపురం పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో చింతలపూడి ఏరియా ఆస్పత్రికి అంబులెన్స్‌లో తీసుకురాగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. బంధువులు ఆమె భౌతిక కాయంతో టి.నరసాపురం పీహెచ్‌సీ దగ్గర ధర్నాకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యమే అలివేలు మంగ మృతికి కారణమని మృతురాలి కుటుంబీకులు మృతదేహంతో ప్రభుత్వాస్పత్రి వద్ద ధర్నాకు దిగారు. మృతురాలి భర్త రాము మాట్లాడుతూ తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్య అలివేలు మంగను ఆస్పత్రికి తీసుకువెళ్ళగా ఆస్పత్రి గేటువేసి ఉందని, ఎంతసేపు గేట్లు బాదినా ఎవరూ స్పందించలేదన్నారు. మృతురాలి భర్త రాము మాట్లాడుతూ తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్య అలివేలు మంగను ఆస్పత్రికి తీసుకువెళ్ళగా ఆస్పత్రి గేటువేసి ఉందని, ఎంతసేపు గేట్లు బాదినా ఎవరూ స్పందించలేదన్నారు. అయితే వైద్య సహాయం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం లేదని పేషెంట్‌ని తీసుకొచ్చిన తరువాత స్టాఫ్‌నర్సు కొన్ని పరీక్షలు చేసి సెలైన్ పెట్టేందుకు ప్రయత్నించేలోపు కుటుంబీకులు పేషెంట్‌ని తీసుకువెళ్ళి పోయారని మళ్ళీ గంట తరువాత వచ్చారని మండల వైద్యాధికారి కల్పనారాణి చెబుతున్నారు. కాగా సమాచారం తెలుసుకున్న జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ ప్రభుత్వాస్పత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యం ఉంటే చర్యలు చేపడతామన్నారు.

క్రైం సమాచారం

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

ఆగిరిపల్లి, ఆగస్టు 6: మండలంలోని ఈదరలో సోమవారం రాత్రి చిట్టిపోతుల రామకృష్ణ అలియాస్ దుర్గారావు (29) విద్యుదాఘాతంతో మరణించాడు. మృతుడు డోజర్ డ్రైవర్ అని, బాత్రూంలో బల్బు వైర్ మార్చే క్రమంలో విద్యుదాఘాతంతో చనిపోయినట్లు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై సురేంద్రకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీలు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నూజివీడు టౌన్, ఆగస్టు 6: లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో వాహన చోదకులు తీవ్ర గాయాలపాలైన సంఘటన నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో మంగళవారం ఉదయం జరిగింది. హనుమాన్ జంక్షన్ నుంచి వస్తున్న లారీ నూజివీడు వైపు నుంచి వస్తున్న మరో లారీని ఢీకొనడంతో అందులో ఉన్న లారీ డ్రైవర్ ఏలూరుకు చెందిన లీలంశెట్టి బ్రహ్మం, కంచికచర్ల మండలం గండెపల్లికి చెందిన షేక్ మస్తాన్ అనే డ్రైవర్ లారీల్లోనే ఇరుక్కుపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. ఆర్‌ఎస్ మొబైల్ టీం ఘటనా స్థలానికి చేరుకొని ఎక్స్‌కవేటర్ సాయంతో రెండు లారీలను వేరు చేసి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. నూజివీడు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముదినేపల్లిలో బైక్ చోరీ

ముదినేపల్లి, ఆగస్టు 6 : ముదినేపల్లి ఆర్టీసీ బస్ స్టేషన్ సమీపంలో మోటార్ బైక్ చోరీకి గురైంది. ఈ నెల 4న విజయవాడ కృష్ణలంకకు చెందిన రావుపల్లి శ్రీను అనే యువకుడు తన బైక్‌ను బస్ స్టేషన్ సమీపంలో ఉంచి పనిమీద వెళ్లి తిరిగి వచ్చే సరికి బైక్ కనిపించలేదు. రెండు రోజులుగా వెదికినా ఆచూకీ లభించకపోవటంతో మంగళవారం ముదినేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ డి.వెంకట్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ల్యాండ్ మార్క్.. కనుమరుగేనా?



ఈడేపల్లి రోడ్డు వద్ద కూలిపోతున్న బస్ షెల్టరు

కూలిపోతున్న బస్ షెల్టరు

ముదినేపల్లి, ఆగస్టు 6: ఈడేపల్లి బస్ షెల్టర్ అంటే దశాబ్దాల తరబడి అదొక ల్యాండ్ మార్క్. పరిసర గ్రామాల పెద్దలు కూడా అక్కడికి చేరుకుని సమావేశాలు పెట్టి సమస్యలపై చర్చించేవారట. ఆర్టీసీ ఎస్ఆర్‌లో కూడా పురాతన కాలం నుంచి ఈ బస్ షెల్టర్ వద్ద స్టేజీ నమోదైంది. అందుకే ఈ షెల్టరుకు గుడివాడ - భీమవరం రూటులో ఓ ప్రత్యేకత ఏర్పడింది. ఇప్పుడు అది కాస్తా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే 45 సంవత్సరాల క్రితం ప్రయాణీకులకు నీడ కోసం ఈడేపల్లి పంచాయతీ నిధులు సుమారు రూ.7 వేలతో పాటు గ్రామస్థుల విరాళాలతో కూడా నిర్మించిన ఆ బస్ షెల్టర్ నాలుగు రోజులుగా కూలిపోవటం ప్రారంభించింది. వర్షాలకు నానిపోయిన షెల్టర్ గోడలు కొంత భాగం కూలిపోయాయి. త్వరలో పూర్తిగా కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. ఐదు సంవత్సరాలుగా శిథిలమ వుతున్న ఈ బస్ షెల్టర్‌కు పంచాయతీ మరమ్మతులు చేయకపోవటంతో కూలిపోవటం ప్రారంభమైంది. జన సంచారం ఉండే ఆ ప్రదేశంలో కూలుతున్న ఈ షెల్టరును ప్రమాదాలు జరుగకుండా పూర్తిగా తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

బాలికపై లైంగిక దాడి యత్నం అమానుషం

దోషిని కఠినంగా శిక్షిస్తాం : మంత్రి పార్థసారథి

నూజివీడు, ఆగస్టు 6: అభం శుభం తెలియని చిన్నారిపై లైంగిక దాడికి యత్నించటం అమానుషమని, దోషిని కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంగళవారం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను, కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చిన్నారి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామన్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే జిల్లా యంత్రాంగాన్ని, పోలీస్ ఉన్నతాధికారులను దోషులను పట్టుకోవాలని ఆదేశించామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత కూడా ఈ విషయంపై వెంటనే స్పందించి పోలీస్ అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారన్నారు. బాలికకు ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు చెప్పినట్టు మంత్రి వివరించారు.

లారీ క్లీనర్ దుశ్చర్య...

నూజివీడు మండలంలోని ఒక గ్రామంలో బాలికను అపహరించి అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడిని సోమవారం రాత్రి నూజివీడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా మాచర్ల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఆదివారం ఒక లారీ గ్రామానికి వచ్చింది. లారీ డ్రైవర్, క్లీనర్ జయరావు మధ్య ఏదో విషయంపై గొడవ జరిగి, క్లీనర్ ఆదివారం మధ్యాహ్నం లారీ దగ్గర నుంచి వెళ్ళిపోయాడు. అదేరోజు రాత్రి 2 గంటల సమయంలో బాలిక నివాస గృహం సమీపంలో క్లీనర్ జయరావు ఒక సంచితో నడిచి వెళుతున్న దృశ్యం సమీపంలోని ఒక సీసీ కెమెరాలో రికార్డు అయి ఉంది. దీని ఆధారంగా వచ్చిన పని పూర్తికాకపోవడంతో గ్రామంలోనే ఉన్న డ్రైవర్ నుంచి క్లీనర్ సమాచారంను పోలీసులు సేకరించారు. నిందితుడు రెంటచింతలలో ఉన్నట్టు గుర్తించి సోమవారం రాత్రి అక్కడికి వెళ్ళి నిందితుడిని అదుపులోకి తీసుకుని నూజివీడు తీసుకువచ్చినట్లు సమాచారం. నిద్రిస్తున్న బాలికను నిందితుడు అపహరించి సమీపంలోని పామాయిల్ తోటలోకి తీసుకుని వెళ్ళి కాళ్లపట్టీలు లాక్కుని బాలికను వివస్త్రను చేసి కొట్టి, పక్కనే ఉన్న ముళ్ళకంచెలోకి విసిరి వెళ్ళినట్టుగా సమాచారం చక్కర్లు కొడుతోంది. గాయాలపాలైన బాలిక ఏడుస్తూ రహదారిపైకి రాగానే సమీప నివాస గృహంలో ట్రాక్టర్ పనిచేసుకుంటున్న ఒక రైతు గమనించి బాధిత బాలికకు తన మనుమరాలి గౌను తొడిగి ఆమె ఇంటికి చేర్చాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు వచ్చి బాలికను నూజివీడు ఆస్పత్రికి అక్కడి నుంచి విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు తగిన సాక్ష్యాధారాలతో నిందితుడిని అరెస్టుచేసి మంగళవారం రాత్రి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్టు విశ్వసనీయ సమాచారం. మరోవైపు దోషిని కఠినంగా శిక్షించాలని నూజివీడు ఐద్వా మహిళా సంఘం, ఏపీ రైతు సంఘం నాయకులు నూజివీడు ఆర్డీవో భవానీ శంకరికి మంగళవారం వినతిపత్రం అందించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి



మెరిట్ విద్యార్థులకు నగదు, షీల్డ్ అందజేసిన ఎమ్మెల్యే కామినేని

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

కలిదిండి, ఆగస్టు 6 : టెన్త్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కలిదిండి జడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్‌లు, నగదు బహుమతులను ప్రదానం చేశారు. కలిదిండి నటరాజ్ కళా పరిషత్ అధ్యక్షురాలు నున్న రమాదేవి ఆధ్వర్యంలో 554 మార్కులు సాధించిన ఎ.నరసింహకు రూ.3 వేలు, 543 సాధించిన రూప తేజస్వినికి రూ.2 వేలు, 527 మార్కులు సాధించిన కట్టా రేష్మకి రూ.1500ల నగదుతో పాటు వీరందరికీ షీల్డ్‌లను బహూకరించారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే కామినేని అన్నారు. మంగళవారం కలిదిండి, కోరుకొల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, టీడీపీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల హర్షం

కైకలూరు, ఆగస్టు 6: ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు మరుగుదొడ్ల ఫోటోలను అప్‌లోడ్ చేసే విధానాన్ని ప్రభుత్వం నిలిపివేయడం పట్ల ఎంఈఓ-2 వి. శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయాన్నే బాత్రూం ఫోటోలు తీసి అప్‌లోడ్ చేసే విధానాన్ని పెట్టిందని ప్రధానోపాధ్యాయుల సంఘం అభ్యర్థన మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ విధానాన్ని తొలగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధ్యాయ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయులంతా విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

ఎంబీబీఎస్ ఫైనల్ పరీక్షలు ప్రారంభం

ఏలూరు క్రైం, ఆగస్టు 6 : ఏలూరులో గతేడాది ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ మంగళవారం ప్రారంభమయ్యాయి. 2023 ఏప్రిల్ 26న ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇచ్చింది. ఎంబీబీఎస్ 150 సీట్లకు అనుమతి లభించడంతో గతేడాది సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏలూరులోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక భవనంలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించారు.



మాట్లాడుతున్న మూల్పూరి నాగవల్లేశ్వరరావు తదితరులు

సాగర్ జలాలు సాగరంలో కలపొద్దు..

చెరువులు నింపాలంటూ వినతి

ముసునూరు, ఆగస్టు 6: వేంపాడు మేజర్ కాలువ ద్వారా ముసునూరు మండలంలో ఉన్న చెరువులను సాగర్ జలాలతో నింపాలని సొసైటీ మాజీ అధ్యక్షులు మూల్పూరి నాగవల్లేశ్వరరావు కోరారు. మంగళవారం ముసునూరులో జడ్పీటీసీ డాక్టర్ ప్రతాప్, మాజీ సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ తదితరులతో కలసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత నెలరోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న చెరువుల్లో కొద్దిపాటి నీరు మాత్రమే చేరిందన్నారు. అయితే నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండటంతో గేట్లు ఎత్తి వదులుతున్న నీరు వృథాగా సముద్రంలోకి పోతోందన్నారు. ఆ సాగర్ జలాలను వేంపాడు మేజర్ కాలువ ద్వారా మెట్ట ప్రాంతమైన ముసునూరు మండలంలో ఉన్న చెరువులను నింపితే రైతాంగానికి అన్నిరకాలు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎన్ఎస్పీ ఉన్నతాధికారులు అధికారులు చొరవ చూపి, వేంపాడు మేజర్‌కు సాగర్ నీరును విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు రేగుల లోకేశ్వరరావు, కంబాల రాంబాబు, జి.రంగారావు, మద్దాల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మానవత చేయూత



ఆగిరిపల్లి, ఆగస్టు 6: మండలంలోని సగ్గూరు యూపీ స్కూల్ విద్యార్థులకు హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ గంట సత్యనారాయణ రూ.8 వేల విలువైన నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. గంటా ఇందిరాదేవి, పోబోలు గణేష్, కొట్నాని రామచంద్రరావు, జన్యావుల సత్యనారాయణ, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ముసునూరులో తల్లిపాలపై అవగాహన ర్యాలీ



నూజివీడులో హోం రేషన్‌ను అందిస్తున్న దృశ్యం

తల్లిపాలే బిడ్డకు తొలి టీకా

మండవల్లి ఆగస్టు 6 : అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలే తొలి వ్యాధి నిరోధక టీకా అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీఎన్‌డీపీఎల్ ప్రసన్న అన్నారు. మండలంలోని గన్నవరం-2 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఆరో రోజు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని తెలిపారు. బిడ్డకు తల్లిపాలు ఇచ్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు మల్లీశ్వరి, విజయలక్ష్మి, భువన, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం..

నూజివీడుటౌన్, ఆగస్టు 6: పుట్టిన వెంటనే తల్లిపాలను బిడ్డకు అందించడం ద్వారా బిడ్డల్లో రోగ నిరోధక శక్తిని పెంచవచ్చని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.ధనలక్ష్మి అన్నారు. నూజివీడు పట్టణం ముస్లింపేటలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముసునూరు: తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని పీహెచ్‌సీ వైద్యాధికారిణి షకీనా ఇవాంజలి అన్నారు. ముసునూరులో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో తల్లి పాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టాలని, ఈ పాలల్లో అనేక పోషకాలుంటాయని, పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ర్యాలీలో హెల్త్ సూపర్‌వైజర్ మురళీమోహన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చాట్రాయి: తల్లిపాల ప్రాముఖ్యతను సమాజంలో అందరూ గుర్తించాలని ఐసీడీఎస్ సీడీపీవో నూరాని, ఎంపీడీవో మంగాకుమారి కోరారు. చాట్రాయి ఐకేపీలో మంగళవారం ప్రపంచ తల్లిపాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రేపటి ఆరోగ్య సమాజం కోసం, తమ బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం కోసం శిశువులకు తల్లి పాలు అందించాలన్నారు. గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. వైద్యాధికారి జ్యోతి, అసిస్టెంట్ సీడీపీవో నాగేశ్వరి, సూపర్‌వైజర్లు గాయత్రి, రమాదేవి, మహిళా పోలీస్ చంద్రకళ, ఏఎన్‌యం సుజాత అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించాల్సిన నెంబర్లు
నూజివీడు : 99854 02464
కైకలూరు : 99854 09089

క్యాంపస్ మార్పునకు 829 మంది దరఖాస్తు

నూజివీడు టౌన్, ఆగస్టు 6: రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని ట్రిపుల్ ఐటీల్లో మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు 829 మంది తమను వేరే క్యాంపస్‌కు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తులు చేసుకున్నట్లు ఆర్జీయుకేటీ అడ్మిషన్స్ కన్వీనర్ డాక్టర్ అమరేంద్ర కుమార్ తెలిపారు. మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత వివిధ క్యాంపస్‌లలో 753 సీట్లు భర్తీ కాకుండా మిగిలిపోయాయని వాటికి ఈ నెల 9 నుంచి రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి క్యాంపస్ మార్పునకు అవకాశం ఇవ్వగా ఆర్‌కే వ్యాలీ నుంచి 45 మంది, ఒంగోలు నుంచి 451, శ్రీకాకుళం నుంచి 329 మంది, నూజివీడు నుంచి కేవలం నలుగురు విద్యార్థులు వేరే క్యాంపస్‌లకు తమను బదిలీ చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తులు చేసుకున్నారన్నారు. అదే సందర్భంలో మొదటి విడతలో కౌన్సెలింగ్‌కు హాజరు కాలేకపోయిన 37 మంది విద్యార్థులు తమకు మరోసారి కౌన్సెలింగ్‌కు అవకాశం ఇవ్వాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

నేటి నుంచి జాబ్ కార్డుల తనిఖీలు

ముదినేపల్లి, ఆగస్టు 6 : ఉపాధి పనులకు హాజరయ్యే కూలీల జాబ్ కార్డుల తనిఖీలకు ముదినేపల్లి మండలంలో ఈ నెల 7 నుంచి 14 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్.మురళీ గంగాధరరావు తెలిపారు. మండలంలో 7న వి.రావిగుంట, సంకర్షణపురం, ములకలపల్లి, 8న పెదకామనపూడి, చేవూరు, చినకామనపూడి, చినపాలపర్రు, కోమర్రు, దాకరం, 9న ఈడేపల్లి, పేరూరు, దేవపూడి, ప్రొద్దువాక, పెనుమల్లి, కోడూరు, 12న శ్రీహరిపురం, వాడవల్లి, సింగరాయపాలెం, అల్లూరు, ఊటుకూరు, కాకరవాడలో నిర్వహిస్తారు. అలాగే 13న వణుదుర్రు, పెదపాలపర్రు, కొరగుంటపాలెం, పెయ్యేరు, వడాలి, వైవాక, 14న గురజ, ముదినేపల్లి, బొమ్మినంపాడు, చిగురుకోట, పెదగొన్నూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి 13,019 జాబ్ కార్డులను తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సభల్లో జాబ్ కార్డులు కలిగి గ్రామం వదిలి వెళ్లిపోయిన వారు, మరణించిన వారి వివరాలు, కొత్తగా జాబ్ కార్డులు అవసరమైన వారి వివరాలను సేకరిస్తామని ఉపాధి మండల ఏపీవో నాగరాజు తెలిపారు.

శ్రీలక్ష్మమ్మ, అంకమ్మ ఆలయ పునఃప్రతిష్ఠోత్సవాలు



చాట్రాయి, ఆగస్టు 6: ఆరుగొలనుపేటలో 104 ఏళ్ల క్రితం నిర్మించిన శ్రీలక్ష్మమ్మ, అంకమ్మ వార్ల ఆలయ పునఃప్రతిష్ఠామహోత్సవాలు ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. 7న గణపతిపూజ, నవగ్రహ మూల మంత్ర హోమం, 8న గ్రామోత్సవం, అగ్ని ధ్యానం, శాంతి హోమం, ధాన్యాధివాసం, 9వ తేదీ ఉదయం 9.36కు విగ్రహాల ప్రతిష్ఠ 10 గంటలకు అమ్మవార్ల దర్శనం ఉంటుందని తెలిపారు. గ్రామస్థులు, దాతల విరాళాలు సుమారు రూ. 80 లక్షలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. భక్తులంతా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

'అవాస్తవాలు ప్రచారం చేయడం తగదు'

నూజివీడు టౌన్, ఆగస్టు 6: తనపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప అప్పారావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మీర్జాపురం ఎస్టేట్‌కు చెందిన కాకుమాను స్రవంతిదేవికి నూజివీడుకు చెందిన చిన్నం నారాయణరావు తదితరులకు భూ వివాదం ఉందన్నారు. స్రవంతిదేవి తనకు సోదరి వరుస అవుతుందనే కారణంతో లక్ష్మీనరసింహారావు తనపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని అసలు విషయాలను పక్కదోవ పట్టించి తనను అప్రతిష్ఠపాలు చేయాలని చూస్తే లీగల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

బత్తుల సేవలు మరువలేనివి

నూజివీడు టౌన్, ఆగస్టు 6: కమ్యూనిస్టు ఉద్యమాల్లో నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. మంగళవారం బత్తుల వెంకటేశ్వరరావు పార్థివదేహంపై ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు, సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు కూరాకుల మృతి



ఆగిరిపల్లి, ఆగస్టు 6: ఆగిరిపల్లి మండల టీడీపీ నాయకుడు, చొప్పరమెట్ల సర్పంచ్ కూరాకుల ఊర్మిళ భర్త, 7వ వార్డు మెంబరు కూరాకుల సాంబశివ పంగిడేశ్వరరావు సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మంగళవారం ఆయన భౌతిక కాయాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. ఆగిరిపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మలవల్లి కోటేశ్వరరావు, సుబ్బరాజు, జోషి, పామర్తి నరసింహారావు తదితరులు ఆయన మృతికి సంతాపం తెలిపారు.

మరో నాయకుడు దేవరాజు మృతి..

ముదినేపల్లి, ఆగస్టు 6 : ముదినేపల్లి మండలం గురజ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జి.దేవరాజు మంగళవారం మరణించారు. చాలా కాలంగా కిడ్నీ వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. దేవరాజు మృతి పట్ల టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి అడుసుమిల్లి రామకృష్ణ, పార్టీ గ్రామ నాయకులు సంతాపం తెలిపారు.

కాకరవాడ సర్పంచ్ రామారావు మృతి



ముదినేపల్లి, ఆగస్టు 6 : ముదినేపల్లి మండలం కాకరవాడ సర్పంచ్ కాగిత రామారావు (58) మృతి చెందారు. కొంతకాలంగా అస్వస్థతతో ఉన్న ఆయన మంగళవారం మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. 2021 ఎన్నికల్లో ఆయన సర్పంచ్‌గా విజయం సాధించారు. అంతకు ముందు ఆ గ్రామ పీఏసీఎస్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. రామారావు మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శీలం రామకృష్ణ, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు తదితరులు రామారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త ఫణికుమార్

వెదజల్లిన పొలాల్లో కలుపు నివారణ ముఖ్యం

ముదినేపల్లి, ఆగస్టు 6 : వెదజల్లే విధానంలో సార్వా వరి సాగు చేస్తున్న రైతులు పొలాల్లో కలుపు నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కె.ఫణి కుమార్ తెలిపారు. ముదినేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వెదజల్లిన వరి పొలాలు, వరి నాట్లు వేసిన పొలాలను కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరాయపాలెంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఫణి కుమార్ మాట్లాడుతూ వెదజల్లిన వరి పైరుపై నెల రోజుల లోపు గడ్డి జాతి కలుపు మొక్కలను నివారించాలని, కలుపు నివారించకపోతే దిగుబడి తగ్గుతుందని తెలిపారు. మరో శాస్త్రవేత్త ఎన్.నాగేంద్రబాబు మాట్లాడుతూ ఎండాకు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఇందుకు ఎరువుల తొలి కోటాలో ఎకరాకి 20 కేజీల పొటాష్ చల్లాలని తెలిపారు. మండవల్లి ఏడీఏ జి.వెంకట మణి, ముదినేపల్లి ఏవో కె.వేణు మాధవ్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. సింగరాయపాలెం, శ్రీహరిపురం, చేవూరుపాలెం, స్తంభం చెరువు రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234